వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 23, జులై, 2023 16 పేజీలు

## సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటాను



16లో.. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



# కర్షకుల్లో.. హార్షం

2 లో..

వర్షాల ప్రభావంతో చల్లబడిన వాతావరణం

రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం

మెట్టపంటల రైతులకు ఉపశమనం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూన్ 9న మృగశిర కార్తె ప్రవేశించింది. నాటి నుండి నేటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వానా కాలం వరి పంటల సాగు పరిస్థితి ఏమిటని మదనపడ్డారు. ఈ వానాకాలం పంట సాగు ఆలస్యమవుతుందని ఆవేదనకు గురయ్యారు. వర్షాలు కురుస్తాయా లేదా అనే సందేహం కూడా రైతులను వెంటాడింది. ఏది ఏమైనప్పటికీ వరుణ దేవుడు కరుణించడంతో రెండు రోజు లుగా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ భూముల్లో తేమ శాతం పెరిగింది.



జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

## ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సంఘానికి సహకరించాలి

ప్రభాతవార్త-హన్మకొండ: ప్రతి రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల సంఘానికి సహకరించి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.

16లో..

## ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి



2 లో..

మంగపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఐజీ

స్వాగతం పలికిన ఏఎస్పీ, సిఐ, ఎస్ఐ

మంగపేట, ప్రభాతవార్త : ఏజన్సీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై, వారి కార్యకలాపాలపై నిత్యం నిఘా ఉండాలని వారిని ఏవిధంగా నిరోధించాలని స్థానిక పోలీసులకు సూచించారు. రాబోయే ఎన్నికలను సమర్ధవంతంగా ఏవిధంగా నిర్వహించాలో సిబ్బందికి మల్టీజోన్-1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి శనివారం సాయంత్రం మంగపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మింగా తనిఖీ చేశారు. అక్కడి పోలీసులకు ఐజీ సూచనలు సలహాలు ఇచ్చారు.

## మల్యాల ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన పీవో అంకిత్

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త : ఏటూరునాగారం మండలం మల్యాల గ్రామంలో ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను ఐటిడిఏ పీవో అంకిత్ సందర్శించారు. భారీ వర్షాల సెలవుల దృష్ట్యా విద్యార్థులు ఆట స్థలంలో సమావేశమయ్యారు.



16 లో..

# కర్షకుల్లో హర్షం..

(మొదటి పేజీ తరువాయి..)

దుక్కులు దున్ని కరిగట్టు చేసి నాట్లు వేసుకునే అవకాశం కలిగింది. నారు మళ్లు 15 రోజుల క్రితమే సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో దుక్కులు దున్ని కరిగట్టు చేసే లోపు నార్లు చేతికొస్తాయి. వెంటనే నాట్లు వేయడానికి రైతులు సమా యాత్తం అవుతున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ వానాకాలం వరి పంటపై ఆశలు వదులుకున్న రైతుల్లో తిరిగి ఆశలు చిగురిస్తున్నాయి. వరుణ దేవుడు కరుణించాలని జలాభిషేకాలు కూడా చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. రైతుబంధు పథకం రైతుల ఖాతాల్లో జమ అయింది. విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నారు. వారం రోజుల్లో నాట్లు వేయడం ప్రారంభించి నిర్దేశించిన ఎకరాలు సాగు చేయనున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం సుమారు 517 అడుగులకు చేరినట్లు సమాచారం. పై నుండి వచ్చే వరద సాగర్ ప్రాజెక్టులోకి చేరడంతో నీటి మట్టం పెరుగుతుంది. దీంతో ఎడమ కాలువ కింద కూడా వరి నాట్లు వేసే కార్యక్రమానికి రైతులు సమాయాత్తం అవుతున్నారు. ఇంతకు ముందు వ్యవసాయ బోర్లు, బావుల కింద నాట్లు వేశారు. బోర్లు, బావులు లేని రైతులు వర్షాలకై ఎదురు చూస్తున్నారు. ఎడమ కాలువ నీరు విడుదల చేస్తే పూర్తి స్థాయిలో నాట్లు వేసి వానాకాలం పంట ఆశించిన స్థాయిలో దిగుబడి పొందేలా రైతులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గత ఏడాది వానాకాలం, యాసంగి సీజన్‌లలో అదునులో వరి నాట్లు వేశారు. అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఈ ఏడాది కూడా అదునులో సాగు చేసేందుకు ప్రయత్నించినిపప్పటికీ వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు దిగాలు చెందారు. వేరుశెనగ, కంది, పత్తి తదితర మెట్ట పంటలను రైతులు సాగు చేశారు. ఈ ఏడాది జిల్లాలో వర్షాలు కురుస్తుండడంతో మెట్ట పంటల రైతులకు ఉపశమనం కలిగింది. వరి సాగు చేసే రైతుల్లో కూడా ఆనందం వెల్లివిరుస్తుంది. ఇదిలా ఉండగా జిల్లాలో వర్షపాతం కూడా ఆశించిన స్థాయిలో నమోదైంది. మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో వర్షపాతం మరింత పెరిగే అవకాశం ఉంది. దిలా ఉండగా రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెద్దగా విద్యుత్ సమస్య కూడా లేకుండా పోతుంది. వర్షాలకు రహదారులన్నీ చిత్తడిమయంగా మారాయి. గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదతో నిండిపోయాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంది. గ్రామపంచాయితీ పారిశుద్య కార్మికులు సమ్మెలో ఉండడంతో నిల్వ ఉన్న నీటిని తొలగించే నాధుడే కరువయ్యారు. మురుగు కాలువల్లో వర్షపు నీరు ప్రవహిస్తుంది. చెత్త చెదారం పేరుకుపోయి వర్షపు నీరు మురుగు కాలువల నుండి రహదారులపై ప్రవహిస్తుంది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లబడి జనం ఊపిరి పీల్చుకున్నారు. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన జనానికి వర్షాలు ఉపశమనం కలిగించాయి.

# ఖమ్మంలో 10వేల మందికి లైసెన్స్‌లు ఇవ్వడం మా కర్తవ్యం

**-సెప్టెంబర్ 23 వరకు ప్రతిరోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది**

**-కేవలం 15 రోజుల్లోనే మొత్తం 2వేల మందికి లైసెన్స్**

**-ఎల్ఎల్ఆర్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్‌లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత నేను తీసుకున్నానని, 10 వేల మంది లైసెన్స్ లేకుండా ఉన్నారన్న అంచనా మేరకు వారందరికీ లైసెన్స్ ఇవ్వడానికి పువ్వాడ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. వీడీఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవంతం కొనసాగుతున్న ఉచిత లైసెన్సులో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ చేసుకున్న వారికి శనివారం లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ధృవ పత్రాలను శనివారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా పత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం డ్రైవిర్ లైసెన్స్ లేకుండా ఉన్నారని ఒక సర్వే ప్రకారం తెలుసుకున్నామని, వారందరికీ లైసెన్స్ ఇప్పించాలని దృఢంగా నిశ్చయించుకున్నామని వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగడం చాలా సంతృప్తిగా ఉందని, ఈ అవకాశాన్ని లైసెన్స్ లేని వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేళా ప్రారంభించిన పదిహేను రోజుల్లోనే దాదాపు 2 వేల మందికి లైసెన్స్ ఇవ్వాగలగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఎంవీఐ వరప్రసాద్, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, ఆర్‌జేసీ కృష్ణ, కన్నం ప్రసన్న కృష్ణ, పిన్ని కోటేశ్వరరావు, రావూరి సైదుబాబు, తన్నీరు శోభారాని, సైదారావు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ ఆదేశాలు**

**ఖమ్మం, జూలై 22, ప్రభాతవార్త ః**

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పంచుకున్న వారికి జీవో 58, 59 ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్ల కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. ఐడీఓసీలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ జీవో నెం. 58,59 ధరఖాస్తుల పరిష్కారం పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం కటాఫ్ తేదీని 2జూన్, 2020గా పొడిగించినందున 2వ విడత ధరఖాస్తుల స్వీకరణ జరిపినట్లు ఆయన తెలిపారు. జీవో 59క్రింద 2వ విడత ధరఖాస్తులకు డిమాండ జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. డిమాండ్ జారీ సమయంలో దరఖాస్తు దారులు ఎంత చెల్లించాల్సి ఉంది. ఎప్పటిలోగా చెల్లించాలనే దానిపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మిగులు జీవో 58 పరిష్కారం ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అభిలాస్ అభినవ్, ఎన్ మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ప్రత్యేక అదికారులు, తహాశీల్దార్లు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి : ఐజీ



(మొదటి పేజీ తరువాయి..)

మంగపేట స్టేషన్‌కు ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి రావడంతో ఆయనకు ఏటూర్‌నాగారం ఏఎస్పీ సంకీర్త్ పూల మొక్కను అందిచారు. మంగపేట ఎస్ఐ తాహెర్‌బాబా ఐజీకి గౌరవ వందనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలాను సమర్ధవంతంగా ఏవిధంగా ఎదుర్కోనాలి, వారిని ఏవిధంగా కట్టడి చేయాలి అని వారికి సూచించారు. రాబోయే ఎన్నికలను ఏవిధంగ ఎదుర్కొవాలి, ఏవిధంగా సమర్ధవంతంగా ఎలా నిర్వహించాలి పోలీసులకు సూచించారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో గోదావరి ఉప్పొంగుతుంది లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఏదైనా ఇబ్బందులు కలిగితే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా చూడాలని ఐజీ ఆదేశించారు. అదే విధంగా మంగపేట స్టేషన్‌ను పరిశీలించారు. ఆయనకు ఏఎస్పీ సంకీర్త్ స్వాగతం పలికారు. మంగపేట ఎస్ఐ తాహెర్‌బాబా గౌరవ వందనం చేశారు. ఈకార్యక్రమంలో ఏటూర్‌నాగారం సీఐ రాజు, మంగపేట రెండవ ఎస్ఐ రవికుమార్ పాల్గొన్నారు.

## జిల్లాలో 37 మంది ఎస్సైలకు బదిలీలు

**కొత్తగూడెం క్రైం, జూలై 22 – ప్రభాతవార్త:**




జిల్లాలో పనిచేస్తున్న 37 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు ఎస్సై1గా ఉన్న రాజ్‌కుమార్‌ను బూర్గంపాడుకు, బూర్గం పాడు ఎస్సై సంతోష్‌ను లక్ష్మీదేవిపల్లికి, పాల్వంచ ఎస్సై నరేష్‌ను కొత్తగూడెం ట్రాఫిక్‌కు, పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్‌ను భద్రాచలం ట్రాఫిక్‌కు, పాల్వంచ టౌన్2 ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ను చుంచుపల్లి పీఎస్‌కు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్‌ను కొత్తగఊడెం సీసీఎస్‌కు బదిలీ చేశారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై కే.సుమన్‌ను కొత్తగూడెం సీసీఎస్‌కు, కొత్తగూడెం వీఆర్ ఎస్.శ్రీనును మణుగూరుకు, బూర్గంపాడు పీఎస్‌లో ఉన్న బి.శ్రీనివాస్‌ను కొత్తగూడెం వన్‌టౌన్‌కు, సుజాతనగర్ ఎస్సై తిరుపతిరావును అశ్వారావుపేట ఎస్సై2గా, మణుగూరులో పనిచేసునతన్న పురుషోత్తంను జూలూరుపాడుకు, ఏఎన్ఎస్ కొత్తగూడెంలో ఉన్న పి.శ్రీకాంత్‌ను అశ్వారావుపేటకు, అశ్వారావుపేట ఎస్సై రాజేష్‌కుమార్‌ను మణుగూరు ఎస్సై2గా బదిలీ చేశారు. దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్‌ను దమ్మపేటకు, ట్రాఫిక్ ఎస్సై నాగ బిక్షంను బూర్గంపాడు ఎస్సై2గా, మణుగూరులో ఉన్న కార్తీక్‌ను పాల్వం రూరల్‌గా, కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సైస నర్సిరెడ్డిని దుమ్ముగూడెం ఎస్సై1గా, జూలూరుపాడు ఎస్సై గణేష్‌ను భద్రాచలం సీసీఎస్‌లో, కరకగూడెం ఎస్సై జీవన్‌రాజును కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై1గా బదిలీ చేశారు. కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై సోమేశ్వర్‌ను సుజాతనగర్ ఎస్సైగా, కొమరారం ఎస్సై శివరామకృష్ణను అశ్వారావుపేట ఎస్సై2గా, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై పీవీఎన్ రావును భద్రాచలం ఎస్సై2గా, చంద్రుగొండ ఎస్సై జి.విజయలక్ష్మిని ఇల్లెందు ఎస్సై2గా, వీఆర్ కొత్తగూడెం విజయకుమారిని కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సైగా నియమించారు. కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సై విజయను భద్రాచలం టౌన్ ఎస్సైగా, భద్రాచలం టౌన్ ఎస్సై శ్రావణనకుమార్‌ను కొత్తగూడెం వీఆర్‌కు, కొత్తగూడెంలో ఉన్న రాజారాంను కరకగూడెంకు, భద్రాద్రి కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న శ్రీనివాసరావును కొత్తగూడెం పీసీఆర్‌కు, వీఆర్ కొత్తగూడెంలో ఉన్న శ్రీనివాసరావును కొత్తగూడెం పీసీఆర్‌కు, కొత్తగూడెం మాచినేని రవిని చంద్రుగొండ ఎస్సైగా, బానాల రామును పాల్వంచ ఎస్సైగా, గంజి స్వప్నను వేకెన్సీలో ఉంచారు. గిరిధర్‌రెడ్డిని కొమరారం ఎస్సైగా, సోమ సతీష్‌కుమార్‌ను ఇల్లెందు ఎస్సైగా, రాఘవయ్యను పాల్వంచ ఎస్సై2గా, ఇల్లెందు ఎస్సై చంద్రశేఖర్‌ను కొత్తగూడెం సీసీఎస్‌కు, అశ్వారావుపేట ఎస్సై2 రఫీని కొత్తగూడెం సీసీఎస్‌కు బదిలీ చేశారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



పర్వతగిరి, జూలై 22, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని గోసగుట్టతండా గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రఘునాథపల్లి మండలానికి చెందిన ఎడ్ల భాస్కర్(36) హైదరాబాద్‌లో రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. శుక్రవారం పర్వతగిరి మండలంలోని గోసుగట్టతండా గ్రామంలో తనకు తెలిసిన వారి వద్దకు వచ్చి సాయంత్రం తిరిగి కారులో(టీఎస్15ఎఫ్‌సీ 9122)లో వెళుతున్న క్రమంలో ప్రమావశాత్తు కరెంటు ట్రాన్స్‌ఫార్మర్‌కు అతివేగంతో తాకగా భాస్కర్‌కు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడిని ఎంజిఎం ఆసుపత్రిలోని మార్చురికి తరలించినట్లు మృతుడి బావ ఆకుల మురళి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రక్తదానం చేసిన నాయిబ్రాహ్మణ సేవా సంఘం



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రిలో గర్భిణీ మహిళల కోసం నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఏటూరునాగారం అధ్యక్షులు దడిగేల నరసింహులు ఆధ్వర్యంలో సభ్యులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామచందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు దడిగల సమ్మయ్య మాట్లాడుతూ .. రక్తదానం అంటే ప్రాణధానం చేయడం లాంటిదని, అందరూ అపోహాలు వీడి రక్తదానం చేయాలని అన్నారు. ఆపదలో ఎందరికో రక్తదానం చేస్తున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సేవలను కొనియాడారు.అ నంతరం రక్తదాతలకు సర్టిఫికేట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం దడిగల లక్ష్మణ్, సత్యం మహేందర్, రాజారాం, శ్రీరాములు, చంద్రశేఖర్, రాజు, శ్రీనివాస్, రాము, రమేష్, మల్లికార్జున్, రవి, హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయండి



**తాడ్వాయి, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారు లందరూ పార్టీల రహితంగా, సంఘాల రహితంగా అందరూ ఏకమై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం, సామాజిక, ప్రజాస్వామిక సంపూర్ణ తెలంగాణ కోసం కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి తమ ప్రధాన డిమాండ్లను తెలియజేశారు. వారి డిమాండ్ల లక్ష్యాల కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులను నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికలలో అన్ని నియోజకవర్గాల్లో ఉద్యమకారుల ఎజెండానే ప్రధాన లక్ష్యంగా పోటీ చేయడానికి కూడా ఉద్యమకారులం దరూ సిద్ధంగా ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలను హెచ్చరిస్తున్నామని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆలోచించే పార్టీలకు మద్దతుగా కూడా ఉద్యమకారులు ఉంటారని, సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ సాధనే లక్ష్యంగా ఈ ఫోరం పనిచేస్తుందని తెలియజేశారు. ఆగష్టు 20, 2023న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరుగుతున్నటువంటి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు తెలంగాణ ఉద్యమ కారులందరూ హాజరై విజయవంతం చేయాల్సిందిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను సందర్శించిన పీఓ



**ఏటూర్‌నాగారం, జూలై 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎక్కల గ్రామ సమీపంలోగల ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్‌ను ఐటిడిఏ పీవో అంకిత్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ మొక్కలు సపోట, జామ, మునగ, బత్తాయి మొక్కల సంరక్షణపై సిబ్బందిని ఆరా తీశారు. మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పిచ్చి మొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంచార్జి ఆర్టీ కల్చర్ వేణును ఆదేశించారు.

## ములుగు కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** ఇటీవల నూతన జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్, టీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాశ్, ములుగు ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండబోయిన రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్, టీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు బోయిని రాజు, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుచేసి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

### టిఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి అజ్మీర రాజు నాయక్



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** ప్రభుత్వం న్యాయ పరమైన అంశాలతో బదిలీలు, ఆలస్యమైతే పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి అజ్మీర రాజు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం వద్ద పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ చేపట్టిన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వీసు కాలంలో ఒక్క పదోన్నతి కూడా పొందకుండా ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్నారని అన్నారు. పాఠశాల విద్యాశాఖ లోనే ఇలాంటి దుస్థితి ఉందని ఆయన ఆవేదన చెందారు. వెంటనే పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించకపోతే తిరిగి మళ్లీ ఎన్నికల షెడ్యూల్ తో మళ్లీ సంవత్సరం గ్యాప్ ఏర్పడే అవకాశం ఉందని కావున ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకొని పదోన్నతులకే ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. భాషా పండితులు పీఈటీల సమస్యలు పరిష్కరించాలని, 1 జూలై 2023 నుండి పే రివిజన్ చేయాల్సి ఉన్నందున వెంటనే ఇంటీరియం రిలీఫ్ ప్రకటించి పీఆర్సీ కమిటీని నియమించాలని అజ్మీర రాజు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్‌ల పంపిణీ



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎప్పుడు అండగా ఉంటుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో వర్షం ఆదిలక్ష్మి నివాస గృహంపై కప్పుకోవడానికి టార్పాలిన్‌ను ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ .. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు నివాసగృహం కురుస్తూ ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకుని ఇంటిపై కప్పుకునేందుకు టార్పాలిన్ అందించినట్లు తెలిపారు. వరదలు ప్రమాదాల వల్ల సర్వం కోల్పోయిన వారికి తమ వంతుగా రెడ్‌క్రాస్ సొసైటీ తరుపున కొంత మేర సహాయాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు కొత్తూరు వెంకటరామయ్య పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బహుజనులు పాలితులు కాదు పాలకులు కావాలి



నర్సంపేట, జూలై 22, ప్రభాతవార్త

సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి ఉన్న బహుజనులు పాలితులు కాదు పాలకులు కావాలని బహుజన ఐక్యవేదిక నాయకులు బానోతు సంఘులాల్ అన్నారు. శనివారం చెన్నారావుపేట ఎంపిపి విజేందర్ ఏకపక్షంగా పదవి తొలగించడం ఖండిస్తూ వారిని తీసుకోవాలని బహుజనుల ఐక్యవేదిక తరుపున డిమాండ్ చేస్తూ అనంతరం బహుజన ఐక్యవేదిక హడాకమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిలో కన్వీనర్‌గా డా.గుండాల మధన్‌కుమార్‌ముదిరాజ్, కో కన్వీనర్లుగా పెండెం భాస్కర్ జీజుల సాగర్, సాంబరాతి మల్లేషం, దేగల శ్రీనివాస్‌ముదిరాజ్, తేజావత్ వాసునాయక్, జాటోతురామ్‌నాయక్, భూక్య జగన్నాథ్, జాటోతు సవర్‌లాల్, బాణాల రమేష్, బుర్రి సాగర్, వంటి రాములు, బి.రఘుపతిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దికాయల రాంబాబు, మాసాని రమేష్, మాదాసి శ్రీనివాస్, రవి, మాలోతు సంతోష్, దారావత్ సుభాష్‌నాయక్, తనుగుల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పారిశద్య నివారణ పనులు



చెన్నారావుపేట, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పారిశుద్ధ్య నివారణ పనులు చేపట్టారు. ఇప్పటికే పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉండగా గ్రామాల్లో పారిశుద్ధ్యం పేరుకుపోతుంది. దీనికి తోడు గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలతో రహదారులు కాల్వలు, చింతర వందరగా మారిపోయాయి. పారిశుద్ధ్య లోపంతో అంటు వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్యం నివారణపై దృష్టి పెట్టారు. ఆయా గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించి కాల్వలను శుభ్రం చేయించారు. అలాగే మురుగు నీరు నిల్వ ఉండకుండా నివారణ చర్యలు తీసుకున్నారు. అలాగే కోనాపురంలో దోమల నివారణకు మందులు పిచికారి చేయించారు. ఇట్టి పనులను ఎంపివో శ్రీధర్‌రాజు పరిశీలించారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున గ్రామపంచాయతీలు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య నివారణతో పాటు మంచినీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రెండు కిలోల గంజాయి పట్టివేత

ఖానాపురం, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని అశోక్‌నగర్‌లో రెండు కిలోల గంజాయి పట్టుబడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఉదయం సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు స్కూటీలో అనుమానస్పదంగా కనబడగా వారి వద్దకు వెళుతుండగా వారు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని ఎందుకు పారిపోతున్నారని గట్టిగా అడుగగా వారి వద్ద ఉన్న స్కూటీలో రెండు కిలోల గంజాయి ఉందని అశోక్‌నగర్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తికి అమ్మడానికి వచ్చామని చెప్పారు. దీంతో డిప్యూటీ తహసీల్దార్ ఇద్దరిని పంచనామా నిర్వహించి అట్టి వ్యక్తులు జంగిలి రమేష్(26) కన్నాయిగూడెం ములుగు మండలంగా, బీహార్‌కి చెందిన ప్రణవ్‌కుమార్(27) ఖైరతాబాద్‌కు చెందిన వారని గుర్తించి నేరస్తుల నుండి రెండు కిలోల గంజాయిని, రవాణాకు ఉపయోగించిన స్కూటిని రెండు సెల్‌ఫోన్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైందని వీరిద్దరు సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్ముతున్నట్లు తెలిపారు. వీరిద్దరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు అడ్లూరి



గొల్లపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామా నికి చెందిన ఒరుగంటి అరుణ్ గుండెపోటుతో గురువారం రోజున మరణించగా శనివారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అరుణ్ కుటుంబానికి అందజేశారు.వారి వెంట గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి,ఉప సర్పంచ్ హరి,లక్ష్మీనారాయణ,నక్క విజయ్,గంగాధర్, రమేష్,దిలీప్,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో వినతిపత్రం అందించిన సిపిఎస్ ఉద్యోగులు



ధర్మపురి,ప్రభాతవార్త : ప్రభుత్వ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ స్థానిక సిపిఎస్ ఉద్యోగులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రం అందించారు.స్థానిక తహశీల్దార్, పోలీస్‌స్టేషన్,మండల పరిషత్,మున్సిపల్,వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాలలో ఈనెల 26న నిర్వహించనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు కనపర్తి సంతోష్,వల్ల కృష్ణ,బండారి నతీష్,సౌందారికారి రాజేష్,శీలం రాజేష్,సుధాకర్, వెంకటరమణ,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకై మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మె ల్సీ ఎల్.రమణలు హైద రాబాద్‌లోఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమ ణలు ధన్య వాదాలు తెలిపారు.

## బాలికల గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి**

చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి తెలిపారు. కళాశాలలో సిఇసి విభాగంలో ఎస్‌సి (3), ఎస్‌టి (1), బిసి (4), మైనార్టీ (1), ఒసి (1) ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈనెల 25న ఉదయం 10 గంటల లోపు తమ గురుకుల కళాశాలలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

# అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

ధర్మపురి,ప్రభాతవార్త : ధర్మపురి మున్సిపల్ పరిధిలో చేపట్టిన రోడ్ల వెడల్పు,డ్రైనేజ్ నిర్మాణ పనులు చాలా చోట్ల పూర్తి చేయకుండా,అసంపూర్తిగా వదిలిపెట్టడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొందరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో పలు వీధుల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్వి అలాగే వదిలేశారని,దాంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.కూరగాయలు అమ్ముకునే వారికోసం మార్కెట్ సముదాయాన్ని నిర్మించినప్పటికీ దానిని ప్రారంభించడం లేదని,దాంతో కూరగాయల విక్రయదారులు చిరు వ్యాపారులు రోడ్లపైనే విక్రయిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అసంపూర్తిగా వదిలేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,సింహరాజ్ ప్రసాద్,మల్లేశం, రఫీయొద్దీన్,సీపతి సత్యన్న, చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, లక్ష్మణ్,శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ ఉపాధ్యాయులకు త్వరలో పిఆర్సీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో,2023 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు శనివారం జగిత్యాల అర్బన్ మండలంలోని, జెడ్పిఎచ్ఎస్ ధరూర్ క్యాంపు పాఠశాలలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్న ఐఆర్‌తో కూడిన పిఆర్సీని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే ఈ నెల చివరి వరకు పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేస్తుందని తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో,మొదటి ఉపాధ్యాయ సంక్షేమ సభ్యత్వం,క్రియాశీల సభ్యత్వంను ధరూర్ క్యాంపు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడాల లక్ష్మీనారాయణకు పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్,జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు అబ్దుల్ బాసిత్,పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్,పవన్,పిప్పరి శ్రీనివాస్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శనివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతాంగంలో నెలకొన్న అసంతృప్తిని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఉచిత విద్యుత్ కార్యక్రమం ఆనాడు 2004 సంవత్సరంలో ఎన్నికల ప్రణాళికలో పేర్కొని ఉచిత విద్యుత్ సంబంధించి రైతాంగానికి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యుత్ బకాయిలన్నిటిని రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా రద్దు చేయడం జరిగిందన్నారు.ఆరంభంలో ఏడు గంటలు అని చెప్పి దానిని 9 గంటల విద్యుత్ రెండు విడతలుగా రైతుల పంటలకు సరఫరా చేస్తే రైతుకు సరిపడా విద్యుత్ అందిస్తే ఈరోజు విద్యుత్ బిఆర్ఎస్ పార్టీ ప్రారంభించినట్లు ప్రచారం చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు.ఉచిత విద్యుత్‌ను ఆరంభం చేసింది దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని,ఏక మొత్తంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేశామని,కాంగ్రెస్ అధికారంలోకి వస్తే క్వింటాళుకు రూ.500 బోనస్ వస్తుందని,అలాగే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. కొడిమ్యాల మండలంలోని సూరంపేట రోడ్డులో ఉన్నటువంటి వాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.సూరంపేట చెరువు కట్ట తెగి గ్రామంలో ఉన్న పంట పొలాలు పూర్తిగా దెబ్బతిని నష్టపోయినప్పటికీ ఇప్పటివరకు ఈ ఒక్కరైతుకి కూడా నష్టపరిహారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.బ్రిడ్జిని పూర్తిచేసి రైతులను ఓటు అడగాలని,లేకపోతే ఓటు అడిగే హక్కు కోల్పోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణగౌడ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగురి మహిపాల్‌రెడ్డి,మాజీ కెడిసిసిబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నాగభూషణ్‌రెడ్డి,మాజీ సర్పంచులు పిడుగు ప్రభాకర్‌రెడ్డి,డబ్బు లక్ష్మారెడ్డి,వద్దకొండ అనుమండ్ల,రాయమల్లు,మాజీ ఎంపిటిసిలు గడ్డం చంద్రమోహన్‌రెడ్డి,మరిపెల్లి శంకర్, నాయకులు రాజేందర్,ప్రసాద్, కిషన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, స్వామి,లింగమూర్తి లక్ష్మారెడ్డి, శ్రీను,అంజగౌడ్, సత్తయ్య,నరసయ్య,చిరంజీవి,రవి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## బ్రిడ్జి నిర్మించాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కి వినతిపత్రం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సూరంపేట కోనాపూర్ గ్రామాలకు వెళ్లే రహదారి మరమ్మత్తు చేయాలని తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ జంగం అంజయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శనివారం స్థానిక మండల తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కొడిమ్యాల నుండి సూరంపేట కోనాపూర్ గ్రామాలకు వెళ్లే బ్రిడ్జి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని,మండల కేంద్రమైన కొడిమ్యాలలోని విద్యాసంస్థలకు విద్యార్థులు రావాలన్నా ప్రభుత్వ కార్యాలయానికి అవసరాల నిమిత్తం రావాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అట్లాగే కొడిమ్యాల నాచుపల్లి రహదారి నిర్మించిన బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు గుర్రం నరసయ్యగౌడ్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ సెక్రెటరీ గజ్జల కరుణాకర్,తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం మల్లేషం,మేక రమేష్,ఎల్లేశ్వర జలేందర్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవభక్తితో పాటు దేశభక్తి

జగిత్యాల,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో నిత్య జనగణమన కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతుంది.మొహర్రం వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో శనివారం ఉదయం పెద్దపులి వేషధారణలో కొందరు భక్తులు టవర్ వద్ద తిరుగుతుండగా జాతీయ గీతం ప్రారంభం అయ్యింది.పులి వేషధారులు సెల్యూట్ చేసి జాతీయ గీతా లాపన చేయడం అందరినీ ఆకట్టుకుంది.ఒక వైపు దైవ భక్తి చాటుతూనే మరో వైపు దేశ భక్తి చాటడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మణిపూర్ ఘటనలో కేంద్రం వైఫల్యం

**-25న బాధితులకు సంఘీభావంగా సిపిఐ నిరసన**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు**




ప్రభాతవార్త-హన్మకొండ

కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే మణిపూర్‌లో గిరిజన మహిళలపై అమానుష ఘటనలు చోటు చేసుకున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జులై 25న మణిపూర్ ఘటన బాధితులకు సంఘీభావం ప్రకటిస్తూ దేశ వ్యాప్తంగా సిపిఐ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు, జిల్లా కేంద్రాలలో ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అలాగే ఆగస్టు 7న సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతి తదితర అంశాలపై వేలాది మందితో ఛలో కలెక్టరేట్ నిర్వహించాలన్నారు. దేశంలో జాతీయ వాదం పేరుతో దళిత గిరజన ఆదివాసుల, మైనార్టీలపై పథకం ప్రకారం మూకదాడులు కొనసాగుతున్నాయని, మరొక పక్క ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్న వారిఐ కేసులు పెట్టడం జరుతున్నదన్నారు. లౌకిక వాదం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగంపైన కేంద్ర ప్రభుత్వం వచ్చిన తొమ్మిది సంవత్సరాల నుంచి దాడులు నిరంతరం ఎక్కువ అవుతున్నాయని, విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, కుల మతాల కతీతంగా భారత రాజ్యాంగ ప్రకారం అందరికీ విద్య, వైద్యం కూడు, గుడ్డ అందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలైన దాదాపు 32 సంస్థలను నీర్వీర్యం చేస్తూ ప్రైవేటు రంగానికి, బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తూ దేశ సంపదను కొల్లగొడుతూ ప్రజా సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం మరిచిందని ప్రభుత్వ రంగ సంస్థలను భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, మండ సదాలక్ష్మి, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, నకిర్తే ఓదెలు, దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## స్ఫూర్తిని కలిగించిన.. మహనీయుడు దాశరథి



పరకాల, జులై 22, ప్రభాతవార్త

ఉద్యమకారులకు స్ఫూర్తిని కలిగించిన మహనీయుడు దాశరథి అని కళాభారతి నాటక సంస్థ అద్యక్షుడు ఏరుకొండ రాందాస్ అన్నారు. సాహితిమిత్ర మండలి ప్రధాన కార్యదర్శి అడుప రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని అమరదామంలో శనివారం మహాకవి దాశరతి 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మలి దశ ఉద్యమాల్లో దాశరథి మాటలు, పాటలు, ఎందరో ఉద్యమకారులకు స్ఫూర్తిని కలిగించిందన్నారు. కోటి రతనాల వీణ నా తెలంగాణ అనే గొప్ప పదాన్ని దాశరథి జైలులో రాసారని గుర్తు చెశారు. వట్టికోట అల్వారు స్వామితో కలిసి దాశరథి జైలులో మూడు నెలలు శిక్షణు అనుభవించిన సమయంలో బొగ్గుతో జైలు గోడలపై రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కవితలను రాసారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బండారి రాజ్‌కుమార్, ప్రదీప్, క్రాంతి, లెనిన్, హరీష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు ప్రమాద భీమా కింద 10లక్షలు అందించాలి

**- మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు**

**అమరవేణి నర్సాగౌడ్**



ప్రభాతవార్త- హన్మకొండ:

ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని గీత వృత్తిలో కొనసాగుతున్న గీత కార్మికుల కష్టాలను ఆయన వివరించారు. శనివారం హన్మకొండలోని ఓ కళాశాలలో వరంగల్, హన్మకొండ జిల్లాల మహాసభలు జరిగాయి. ఈ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదని ప్రమాధవశాత్తు తాటి, ఇతర చెట్లపై నుంచి పడిన కార్మికులకు ప్రభుత్వం తగిన విధంగా నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. మెడికల్ బోర్డు షరతులు తొలగించాలని ప్రతి మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని కల్లును మత్తు పానీయం నుంచి తొలగించాలని జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి దొమ్మెట రమేష్‌గౌడ్, కోశాధికారి బాలేశంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టగాని రవీందర్‌గౌడ్, నాయకులు మచ్చిరాజుగౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, సదానందం పాల్గొన్నారు.

## మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి



ప్రభాతవార్త-హన్మకొండ:

మణిపూర్ మహిళపై అత్యాచారం, హత్యలకు కారణ మైన మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని హనుమకొండ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన సంఘటనకు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టిన అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, ప్రజాస్వామిక రచయిత్రల వేదిక జాతీయ కార్యదర్శి అనిశెట్టి రజిత, సిపిఐ నాయకులు వలీవులాఖాద్రీ, చైతన్య మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :

కళాశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ బీప విద్యార్థిని తేజస్విని, జాతీయ స్థాయి విద్యాసంస్థ గౌహతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ప్రవేశం లభించినందుకు గాను ఆమెను అభినందించారు. లక్ష్యానికి ఏది అడ్డంకు కాదని గొప్ప సంకల్పంతో ముందుకు పోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో మంత్ర




ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :

నయీంనగర్, హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంత్ర-2కె 23పేరిట శనివారం రాష్ట్రస్థాయి ఎంబీఏ విద్యార్థుల సదస్సు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కేయూ వీసీ ప్రొ.టి.రమేష్ ఎంబీఏ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ వ్యూఆలను పబ్లిక్ పాలసీలతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. వివిధ సబ్జెక్టులను నేర్చుకుని జాతీయ, అంతర్జాతీయ క్రియాత్మక ఆలోచనలను, భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అభిలాషించారు. అదేవిధంగా గౌరవ అతిథి ప్రొ.వరలక్ష్మి, ఐసెట్ కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని ఎంటర్ ప్రిన్యూయర్స్‌గా తయారుకావాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవానికి కళాశాల ఎంబీఏ డైరెక్టర్ ప్రొ.కె.రాజిరెడ్డి అధ్యక్షత వహించగా మంత్ర-2కె23లో రాష్ట్రంలోని వివిధ ఎంబీఏ కళాశాలల నుంచి 200కు పైగా విద్యార్థులు హాజరై వివిధ మేనేజ్‌మెంట్ రంగాలైన యంగ్ మేనేజర్ అవార్డు, ఫైనాన్స్, హెచ్ఆర్.మార్కెటింగ్ బిజినెస్ క్విజ్, ట్రేజర్‌హంట్ వంటి వాటిల్లో పోటీపడినట్లుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కెయు రిజిస్ట్రార్ ప్రొ.టి.శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డులు, సర్టిఫికెట్లను, బహుమతులు ప్రధానం చేసినట్లు కళాశాల ఎంబీఏ అధిపతి డా.ఎస్.మహేందర్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.శేషాచలం, వైస్‌ప్రిన్సిపాల్ డా.పి.హరేందర్‌రెడ్డి, ఎంబీఏ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**




పర్వతగిరి, జులై 22, ప్రభాతవార్త

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను సందర్శించారు. పర్వతగిరి మండలంలో ఉన్నటువంటి బాలుర వసతి గృహం యొక్క సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా మండలంలోని ఎస్టీ హాస్టల్‌లో బాత్రూంలకు సరైనటువంటి డోర్స్‌లేక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. హాస్టల్ వాతావరణం అంతా కూడా పచ్చని చెత్తతో చెదారంతో నిండి ఉన్నది కావున ఆ పచ్చని చెట్లలో విద్యార్థులు నడవాలంటే భయం భయంగా ఉందన్నారు. చెట్లలో పాములు, పురుగులు, తేళ్లు ఉండే పరిస్థితి ఉన్నది కాబట్టి అక్కడ ఉన్నటువంటి హాస్టల్ వార్డెన్లు స్పందించి డోజర్ పెట్టి అంతా శుభ్రం చేయించవల్సిందిగా కోరారు. కొన్ని రూములకు ఉన్న కిటీకీలు, ఉడి వస్తున్నాయి. అందువలన కిటికీలు లేకుండా ఉన్నటువంటి పరిస్థితి ఉందని తొందరగా అక్కడ ఉన్నటువంటి కిటికిలు పెట్టించి జాలీలు పెట్టాల్సిందిగా కోరారు. అందువలన విఆ్యర్థులకు సాయంత్రము అవ్వగానే దోమల బెడద ఎక్కువగా ఉన్నది అదేవిధంగా స్పోర్ట్స్ కిట్‌ను అందించాలని కోరారు. వెంటనే పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, ప్రణయ్, వంశీ, శ్రీకాంత్, బాలాజీ, జంపన్న, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

### మణిపూర్‌లో జరిగిన సంఘటనను నిరసిస్తూ

# విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

**నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త**

మణిపూర్‌లో జరిగిన సంఘటనను నిరసిస్తూ విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట అమరవీరుల స్థూపం వద్ద రాస్తారోకో నిర్వహించారు. శనివారం మణిపూర్ రాష్ట్రంలో జరిగిన కుకీ తెగు చెందిన ఒక మహిళను వివస్త్రం చేసి ఊరేగింపు అత్యాచారం మరియు హత్య చేయడం నిరసిస్తూ విద్యార్థి సంఘాల ప్రజా సంఘ నాయకులు కల్లే ప్రణయ్ దీప్ మాదిగ బోట్ల నరేష్, మొగిలిచెర్ల సందీప్, గడ్డంమీది బాల కృష్ణ, కోమ్మక రవి మాట్లాడుతూ మణిపూర్‌లో మైతేయి అనే హిందూ మెజారిటీ ప్రజల కుకీ అనే మైనారిటీ క్రిస్టియన్ తెగకు చెందిన మహిళలపై గుంపులు గుంపులుగా వెళ్లి వారిపై తీవ్రంగా దాడి చేసి వారిని నగ్ ప్రదర్శనతో ఊరేగింపు చేసి అత్యాచారం చేసి అనంతరం హత్య చేయడం తీవ్ర అమానూష సంఘటన అని బిజెపి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఒక మతోన్మాద పార్టీ అని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతం పేరుతో దాడులు చేస్తూ మహిళలపై దాడి చేసి నగ్న ప్రదర్శన చేయడం యావత్తు సమాజం తలదించుకునేలా చేసిందని ఈ సంఘటన జరగినప్పటి నుంచి భారత ప్రదాని మోడీ హోం మంత్రి అమిత్ షా ఇప్పటివరకు స్పందిచకపోవడం చాటా సిగ్గుచేటని బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఉపయోగించుకొని



పదవులు పొందిన బిజెపి ఎంపీలు పార్లమెంట్‌లో ఈ విషయం గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరమని ఈ సంఘటనకు పాల్పడినటువంటి నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రశాంత్, భూషణ్, రవీందర్, రమ్య, కావ్య, సునీత, ప్రవళిక, సునీత, భాగ్యశ్రీ, ప్రవళిక, అనూష, కృష్ణవేణి, నాగరాణి, సుమలత, రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం మధ్యలో గెస్ట్ లెక్చరర్స్‌ను తొలగించడం అన్యాయం

**-ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్**

**నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త**




విద్యాసంవత్సరం మధ్యలో గెస్ట్ లెక్చరర్స్‌ను తొలగించడం అన్యాయం జీవో నెం.1145 ప్రకారం అతిథి అధ్యాపకులను కొనసాగించాలని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ల అధికారి ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నర్సంపేట పట్టణ కమిటీ కార్యదర్శి పైసా గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను తొలగించి వారి స్థానంలో మళ్ళీ నోటిఫికెషన్ ఇచ్చి కొత్తగా రిక్రూట్ చేయాలనే ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, యథావిధిగా పాతవారిని రెన్యూవల్ చేసి కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గెస్ట్ లెర్చరర్స్ ప్రభుత్వం పెట్టిన మెరిట్ ఆధారంగా, ఇంటర్వ్యూలు ద్వారా త్రీమెన్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక అయ్యి గత 15 ఏండ్లుగా పని చేస్తున్నారు. ప్రభుత్వం అనేక సంవత్సరాలు నుండి ఇంటర్ విద్యలో పోస్టులు భర్తీ చేయకపోయిన పర్మినెంట్ అధ్యాపకుల లాగనే పనిచేస్తూ ప్రభుత్వ కళాశాలల కోసం పని చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ మధ్యనే ప్రస్తుతం తాత్కాలికంగా పని చేస్తున్న వారిని తొలగించవద్దని జీవో నెంబర్ 1145 ద్వారా ఆదేశాలు ఉన్న ఇంటర్ బోర్డు ఏకపక్షంగా ఈ నిర్ణయం చేయడం దుర్మార్గపు చర్య. తక్షణమే రాష్ట్రంలో పని చేస్తున్న అతిథి అధ్యాపకులను తిరిగి కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. తక్షణమే విద్యార్థులు నష్టపోకుండా వారిని కొనసాగించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కొయ్యల మోహన్, రవి శ్రీకాంత్, రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ బడి సెంటర్లో అందని కోడిగుడ్లు

**-ఐక్య విద్యార్థి సంఘాలు ఐసిడిఎస్ కార్యాలయంలో తాళానికి వినతిపత్రం**

**నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త**



అంగన్ బడి సెంటర్లో కోడిగుడ్లు అందడం లేదని తక్షణమే కోడిగుడ్లు ఇవ్వాలని ఐక్య విద్యార్థి సంఘాలు ఐసిడిఎస్ కార్యాలయంలో తాళానికి వినతిపత్రం అందించారు. శనివారం నర్సంపేటలోని ఐసిడిఎస్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఐక్య విద్యార్థి నాయకులు ఈ సందర్భంగా మొగిలిచెర్ల సందీప్ మరియు బోట్ల నరేష్, కొమ్ముక రవి మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో అంగన్ బడి సెంటర్లో నెల గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కోడిగుడ్లు ఇవ్వడం లేదు మరియు పాల ప్యాకెట్లు సరైన టైంలో ఇవ్వడం లేదని అక్కడ ఉన్న సిబ్బందిని అడుగుతే రాలేదని సమాధానం చెప్పడం జరుగుతుంది. ప్రభుత్వము గొప్పలు చెప్తూ గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోష్టికాహారం అందిస్తున్నామని గొప్పలు చెప్తున్నారు. కేవలం ప్రకటన వరకే పరిమితం అవుతున్నారు అన్నారు. తక్షణమే అంగన్వాడీ సెంటర్లో అందించాల్సిన వాళ్లు, గుడ్లు పోషకహారం ఇవ్వాలని వాళ్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే నిర్లక్ష్యంగా వివరిస్తున్న కాంట్రాక్టులపై అధికారులపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులపై అవగాహన కార్యక్రమం

**దుగ్గొండి, జులై 22, ప్రభాతవార్త**

ఉపాధిహామి పనులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం ఉపాధిహామి పనులపై కూలీలతో వారు మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలికి పనులు కల్పిస్తామన్నారు. ప్రతి వ్యవసాయ కూలీ జాతీయ ఉపాధిహామి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఏవో దయాకర్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపివో శ్రీనివాస్, ఈసి రాజు, కూలీలు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ కమిటీకి ఫర్నిచర్ వితరణ

**నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త**



నర్సంపేట మార్కండేయ కాలనీలో పట్టణంలోని ప్రముఖ డాక్టర్ వడ్డేపల్లి మృత్యుంజయుడు పుట్టిన రోజు సందర్భంగా మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ కమిటీకి 15 వేల రూపాయల విలువ గల ఫర్నిచర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా మార్కండేయ కాలనీలో కేక్ కట్ చేసి వివిధ రకాల పండ్ల మొక్కలు డాక్టర్ జెయుడు కాలనీ వాసులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జేయుడు మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి కోసం తన వంతు సహాయం అందచేస్తానని, పట్టణంలో చాలా వరకు పద్యశాలీలు వెనుకబడి ఉన్నారని, ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్, డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పెండెం శివానంద్, గౌరవ అధ్యక్షులు బాల్నె సర్వేషం, ఉపాధ్యక్షులు ఆడెపు కోమ్మాలు, కార్యదర్శి బాల్నే సుభాష్, ముఖ్య సలహాదారులు జడల శ్రీనివాస్, కూచన ప్రసాద్, పర్శ శ్రీధర్, కమిటీ సభ్యులు మాటేటి శ్రీధర్, అందే సాంబయ్య, గొల్లపల్లి మల్లేశం, పెండెం భాస్కర్, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మార్త రమేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో మొక్కల పంపిణి

**చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో శనివారం మొక్కల పంపిణి చేపట్టారు. హరితహారంలో భాగంగా గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి పలువురికి మొక్కలు అందించారు. స్థానిక నర్సరీ కేంద్రంలో ఉన్నటువంటి వివిధ రకాల మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాటిని ప్రతి మొక్కను కాపాడుకోవాలన్నారు. విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ఇందుకు హరితహారం కార్యక్రమం ఎంతో ప్రజలకు అందుబాటులో ఉంటున్నందున దీనిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరన్న, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గురుకుల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

**నెక్కొండ, జులై 22, ప్రభాతవార్త**




గురుకుల హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కార్యదర్శి యాద ప్రశాంత్ అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కేంద్రంలో విస్తృత స్థాయి సమావేశం మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగాలో వారు మాట్లాడుతూ జిల్లాలో గురుకుల హాస్టళ్ల పరిస్థితి మరి దారుణంగా ఉన్నాయని, గురుకుల హాస్టల్ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గురుకుల హాస్టల్లలో విద్యార్థులకు కనీస వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గురుకుల హాస్టల్‌లో కనీస సౌకర్యాలు మౌళిక వసతులు కూడా లేనటువంటి పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గురుకులంలో సమస్యలను పరిష్కరించాలని, లేని యెడల భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి అనిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జీవో సర్కిల్ ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదు

**-యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్**

**నెక్కొండ, జులై 22, ప్రభాతవార్త**



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగు కార్మిక సంఘాల జెఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. ఈ రోజు మద్దతుగా ఎస్ఎఫ్ః నాయకులు పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షుడు భూక్య నరేష్ మాట్లాడుతూ 17వ రోజుల నుంచి చెస్తున్నా.. ఈ రోజు మా రాష్ట్ర జెసి నాయకులను మత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చర్చలకు పిలవడంతో రాష్ట్ర జెఏసీ నాయకులు చర్చకు పోవడంతో సమ్మె విరమించుకోండి అని చెప్పడం జరిగిందన్నారు. మాకు జీవో సర్కిల్ ఇచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదని చెప్పారు. ఈ నెల 27న ఛలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రశాంత్, నెక్కొండ ప్రధాన కార్యదర్శి వినోద్, అనిల్, కారోబార్, శ్రీనివాస్, పాషా, గుజ్జల శివరాజు, గుగులోతు రవి, కిషోర్, రాజు, రవి, సతీష్, రాథకృష్ణ, హైమా, యాగలోక్ష్మి, స్వరూప, ఉపేంద్రలక్ష్మి, సుజాత, రాధిక కళా, సబిత లచ్చమ్మ, సూరమ్మ, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**దుగ్గొండి, జులై 22, ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గుడ్డెల్గులపల్లి ఉపసర్పంచ్ జంగిలి రవి అన్నారు. శనివారం ఆయన సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. 60వ పిఆర్‌సి ప్రకారంగా 19500 జీతం ఇస్తూ కనీస వేతనం చెల్లించాలని అన్నారు. త్వరలో ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికునికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. సాధారణ మరణమైతే 5లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి అద్యక్షులు గాదం రాజాలు, జెఏసీ ప్రధాన కార్యదర్శి పొన్నం రమేష్, మామునూరు యాకయ్య, భగవాన్‌రెడ్డి, పోనకల్ రమేష్, బాబుమియా, నాసినపల్లి సదయ్య, అబ్బోజు సాంబయ్య, సత్యం, గందం సాంబరాజు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు ముందే సిపిఎస్ రద్దు చేయాలి

**ఆగస్టు 12న చలో హైదరాబాద్ కార్యక్రమం**

**సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ఉద్యమాలు ఆగవు**

**టిఎస్‌సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు జి. స్థితిప్రజ్ఞ**

**టిఎస్‌సిపిఎస్ఈయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.శ్రీకాంత్**



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికల ముందే సిపిఎస్ ను రద్దు చేసి తీరాల్సిందేనని తెలంగాణ స్టేట్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ అన్నారు. జిల్లా కేంద్రం లోని గట్టమ్మ దేవాలయంలో ఆదివాసీ సాంప్ర దాయం ప్రకారం శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి రథయాత్రని ప్రారం భించారు. భారీ ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని అంశం అని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టివేస్తూ దోబూచులా తతడుతున్నాయని ఆయన అన్నారు. 2004 నుండి అమల్లోకి వచ్చిన సిపిఎస్ విధానంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే ఈ సంకల్ప యాత్ర లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మాట్లాడుతూ సామాజిక భద్రత లేని సిపిఎస్ ను రద్దు చేయాలని, ప్రతి ఒక్క ఉద్యోగి సిపిఎస్ రద్దు కోసం పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ప్రధానకార్యదర్శి మంకిడి రవి మాట్లాడుతూ ఆగస్టు 12న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా హాజరుకావాలని తెలిపారు. సమిష్టి కృషితోనే సిపిఎస్ రద్దు సాధ్యం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగుల సంఖ్య రెండు లక్షలకు చేరిందని, వారందరి ఏకైక నినాదం సిపిఎస్ రద్దు చేయడమేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రా ష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్, టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, టిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ . సర్వర్ అహ్మద్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, ఏటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మైపతి సంతోష్ కుమార్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగ నరేందర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ కిర్మాణి, మైనార్టీ ఉద్యోగుల సంఘం నాయకులు మక్బుల్ పాషా, తెలంగాణ ప్రభుత వ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్, టిఎస్‌సిపిఎస్ఈయు రాష్ట్ర బాధ్యులు రాజేశ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సానికొమ్ము వినీత్ రెడ్డి, దిలీప్, తిరుపతి, తొడుపునూరి కిశోర్, సౌమ్యరెడ్డి, పి. సరిత, కుంజ అనసూయ, వివిధ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎస్ఎల్ఐ విధుల నిర్వహణ సక్రమమే

**విద్యుత్ ఏఈ సురేష్**



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలో విధులు నిర్వహించే సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఉదయ భాస్కర్ తన విధులను సక్రమం గానే నిర్వహిస్తున్నారని మండల ఏఈ సురేష్ తెలిపారు. ఈ నెల 22న వార్త జిల్లా టాబ్లాయిడ్‌లో వెంకటాపూర్ మండలంలో ఉదయించని భాస్కరుడు అనే శీర్శికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్ ఏఈ సురేష్ ప్రభాతవార్తతో మాట్లాడారు. మండలంలో పనిచేసే సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ సుమారు నెలన్నర పాటు విధులకు హాజరుకాలేదని, మెడికల్ లీవ్‌లో ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. అయితే మండలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఎస్ఎల్ఐ గా ఆయన మండలానికి కావాల్సిన మెటీరియల్ డ్రా చేయడంలో బాధ్యత అప్పగించడంతో తరచూ హన్మకొ ండకు వెళ్లి వస్తూ మెటీరియల్ తీసుకువస్తాడని వివరించారు. ఈ నేపథ్యంలో ఆయన మిగతా రోజుల్లో విద్యుత్ బిల్లులు వసూలు చేయడంతో పాటు తదితర పనులను చూసుకుంటాడని ఏఈ పేర్కొన్నారు. త

## భిక్షాటన చేసిన పంచాయతీ కార్మికులు



**వెంకటాపురం(నూగూరు), జూలై 22, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె 17రోజులకి చేరుకుంది మండలం లో సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బంది సొందని జేఏసి పిలుపు మేరకు వినూత్నంగా ప్రధాన వీదుల్లోని దుకాణాలలో బిక్షాటన నిర్వహించి వారి నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీకార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తుంది అని సమ్మె ఇన్ని రోజుల నుండి చేస్తున్న కార్మికుల సమస్యలు తీర్చే దిశగా అడుగులు వేయకపోగా తాత్కాలిక సిబ్బందిని పెట్టి పంచాయతీల్లో పనులు జరిపెందుకు ప్రయాత్నం చేయడం విడ్డూరం అన్నారు వెంటనే ప్రభుత్వం చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు నెరవెర్చలని వారు డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో రంజిత్, శ్రీనివాస్, కట్ల నర్సింహాచారి, సుందర్‌రావు, తదితరులు పాల్గోన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న గోదావరి

**మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువులో నీటి మట్టం**

**ఏటూర్‌నాగారం, జూలై 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తుంది. శనివారం సాయంత్రం 7. గంటలకు 14.400 మీటర్లుగా నమోదైంది. మొదటి ప్రమాద హెచ్చరిక 14.830 మీటర్లు కాగా, మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువుగా ఉందని అధికా రులు తెలిపారు. గత ఐదు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల నుండి వరద రావడంతో గోదావరికి జల కళ సంతరించుకుంది. వరద ఉధృతి మరింత పె రిగే అవకాశమున్నట్లు అధికారులు తెలిపుతున్నారు. గోదావరి పెరుగు తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు భయం గుప్పెట్లో కాలం వెల్లదీస్తున్నారు. జిల్లా యం త్రాంగం అధికారులను అ ప్రమత్తం చేశారు. ప్రజలు ప్రమత్తంగా ఉండా లని అధికారులు, ప్రజా ప్రతినిధులు సూచిస్తున్నారు. భారీ వర్షాలతో జన జీవనం హస్తవ్యస్థంగా మారింది.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**



గోవిందరావుపేట మండల కేంద్రంలోని పత్తిరి రాజు, పసరా గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షులు బద్ధం లింగారెడ్డి మాతృమూర్తి బంద్ధం భారతమ్మ, గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాసరెడ్డి సోదరుడు కొల్లు మల్లారెడ్డి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. కాగా శనివారం వారి కుటుంబాలను ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తి చేస్తూ ధైర్యం చెప్పారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అద్యక్షులు వంగ రవియాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అద్యక్షులు దాసరి సుధాకర్, మండల అద్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, మహి కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, మండల ఇంచార్జ్ కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, ఏటూరునాగారం మహిళా కాంగ్రెస్ బ్లాక్ అద్యక్షులు రేగా కళ్యా ణి, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, నరేందర్‌రెడ్డి, గోపిదాసు ఏడుకొం డలు, ఉపసర్పంచ్ తేళ్ళ హరిప్రసాద్, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు చింత క్రాంతి, పడిదల సాంబయ్య, భూక్యా సూక్యా, జంపాల చంద్రశేఖర్, దేపాక కృష్ణ, యణమద్దిని శ్రీనివాస్, సూదిరెట పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపట్ల అశ్రద్ధ వద్దు

**వైద్యాధికారి భవ్యశ్రీ**



**వెంకటాపురం(నూగూరు), జూలై 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పెంకవాగు, కోత్తగుంపు, కలిపాక, తిప్పాపురం గిరి జన గ్రామాల్లో ఎదిర వైద్యశాల బృం దం శనివారం నాడు పర్యటించారు కోంచెం కష్ట తరమైన వాగు ఉధృతి నిదాటి గ్రామాల్లో ఇంటి ఇంటి సర్వే నిర్వహించారు. మెత్తం మూడు గ్రామాల్లో 645 మందిని పరీక్షించారు వారికి మందులను అందజేశారు ఒక మలేరియ సోకిన జ్వరపీడితున్ని గుర్తించి అవసరమైన పరీక్షలు చేసి రక్తనమూనలు సేకరించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని దోమకాటుకి గురి కాకుండా దోమతెరలను వినియోగించి దోమలనుండి వ్యాప్తి చెందె వ్యాదుల బారిన పడకుండా మందస్తు చర్యలతో రోగాలను దూరం చేసుకోవచ్చు అన్నారు ఈకార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేష్, సిబ్బంది మనోహర్, సరిత, యాకలక్ష్మీ, రామకృష్ణ, అశా వర్కర్స్, తదితరులు పాల్గోన్నారు.

## కనకమహాలక్ష్మీ కుటుంబానికి బిఆర్ఎస్ చేయూత



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :**
ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల కనకమహా లక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబానికి స్థానిక ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. కనకమహాలక్ష్మీ కుటుంబాన్ని పరమార్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి, రూ. 2 వేలు, 25 కిలోల బియ్యం అందజ శారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చీదర సంతోష్, హైస్కూ ల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ నేరేళ్ల గోపి, మల్లంపల్లి వార్డు సభ్యులు ఇటుకాల నరహరి, ఎలగందుల రవి, ఏంపెల్లి శంకర్, చోటు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన మానవత్వానికే కళంకం

**సామాజిక న్యాయవేదిక అధ్యక్షుడు సాంబయ్య**



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :**
మణిపూర్ ఘటన భరత మాత మీద జరిగిన దాడిగా పరిగణించాలని సామాజిక న్యాయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సాంబయ్య యాదవ్ అన్నారు. ఈశాన్యం మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా మూడు జాతులైన కుకి, నాగ, మైతి జాతుల మధ్య జాతి వివక్షతతో అల్లర్లు జరుగుతున్నాయని, అల్లర్లలో చాలా మంది మరణించినా, కోట్ల రూపాయల ఆస్థి నష్టం సంభవించినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి సంఘటను ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అల్లర్లను వెంటనే ఆపివేయాలని, దోషులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్య క్షుడు భాస్కరా చారి, వరంగల్ జిల్లా సామాజిక న్యాయ వేదిక ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద కుమార్, వరంగల్ జిల్లా విశ్వబ్రహ్మణ అధ్యక్షుడు కలకొండ శ్రీధర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరు, ఎస్సీ ఎస్టీ సామాజిక న్యాయవేదిక ఉపాధ్యాయ సంఘాల కార్యదర్శి బిక్షపతి, ఈ. ప్రభాకర్, ఉప్పునూతల రాజు, విద్యార్థి విభాగం సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రవీందర్ పాల్గొన్నారు.

# ఖైదీలు కుటుంబానికి, సమాజానికి ఆదర్శప్రాయంగా నిలబడాలి




జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

**జనగామ టౌన్, ప్రభాతవార్త :**
జనగామ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ జనగామ సబ్‌జైలును శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఖైదీలకు చట్టాలపై అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ దీనిలో భాగగా రికార్డుల వివరాలు, స్టాఫ్ వివరాలను వారి విధివిధానాలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం జైలులో ఎంతమంది ఉన్నారు వారి యొక్క సంఖ్యను ఏఏ నేరాల కింద ఎంతమంది ఉన్నారని తెలుసుకున్నారు. అదేవిధంగా జైలులోని స్టోర్ రూమ్, వంటగది, నివాసగది, వినోద గది, మూత్రశాలలు, స్నానపు గదులు, ఖైదీలకు చేసే వంటలను మెను ప్రకారం ఇస్తున్నారో లేదో ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉన్న న్యాయపరమైన హక్కులు, బాధ్యతలను గురించి అవగాహన కల్పించారు. అవగాహనలో భాగంగా సమాజంలో వ్యక్తి ఏ విధంగా నివసించాలి ఎదుటివారి పట్ల ఏవిధంగా దయాదాక్షిణ్యాలు కలిగి ఉండాలి, ఎవరి పొట్టకు కావాల్సిన తిండని వారు గౌరవంగా సంపాదించుకుని తినాలని, కుటుంబానికి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలబడాలని, ఇలాంటి తప్పులు చేసి ఎవరు కూడా జైలుపాలు కాకూడదని ఒక మంచి చదువు సంధ్యసంస్కారంతో కూడిన జీవనశైలిని నిర్మించుకోవాలని, కష్టపడి పైకి రావాలని విద్యా ఉద్యోగానికి సంబంధించిన విషయం ఆరోగ్యవంతమైన తిండి గురించి వివరించారు. అలాగే ఖైదీలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసైన స్నేహితులకు దూరంగా ఉండాలని అవసరమతే వారిని మార్చే ప్రయత్నం చేయాలి కానీ మనం కూడా వరిలాగా వ్యసనాలకు బానిసై క్షణికావేశంలో తప్పులు చేయకూడదని తెలిపారు. అనంతరం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో అనంతరం సబ్‌జైల్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పవందనం చేశారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ కృష్ణకాంత్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది ఇట్టబోయిన జ్యోత్స్న, రాగళ్ల శ్రీహరి, నారమం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నివారణపై దృష్టిపెట్టాలి



**చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త**
గ్రామ పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య నివారణపై దృష్టి పెట్టాలని నర్సంపేట డీఎల్‌పివో వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పివో ఆయా గ్రామాల వారిగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి వంటి విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇబ్బంది లేదని పనులు చేయించకపోవడం సరికాదన్నారు. ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున గ్రామపంచాయతీలు అప్రమత్తంగా ఉండాలన్నారు అలాగే హరితహారం కార్యక్రమం విజయవంత చేయాలన్నారు. గ్రామాల వారిగా తమకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగన్ బడి సెంటర్లో అందని కోడిగుడ్లు

## ఐక్య విద్యార్థి సంఘాలు ఐసిడిఎస్ కార్యాలయంలో తాళానికి వినతిపత్రం

**నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త**
అంగన్ బడి సెంటర్లో కోడిగుడ్లు అందడం లేదని తక్షణమే కోడిగుడ్లు ఇవ్వాలని ఐక్య విద్యార్థి సంఘాలు ఐసిడిఎస్ కార్యాలయంలో తాళానికి వినతిపత్రం అందించారు. శనివారం నర్సంపేటలోని ఐసిడిఎస్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఐక్య విద్యార్థి నాయకులు ఈ సందర్భంగా మొగిలిచెర్ల సందీప్ మరియు బోట్ల నరేష్, కొమ్ముక రవి మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో అంగన్ బడి సెంటర్లో నెల గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కోడిగుడ్లు ఇవ్వడం లేదు మరియు పాల ప్యాకెట్లు సరైన టైంలో ఇవ్వడం లేదని అక్కడ ఉన్న సిబ్బందిని అడుగుతే రాలేదని సమాధానం చెప్పడం జరుగుతుంది. ప్రభుత్వము గొప్పలు చెప్తూ గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోష్టికాహారం అందిస్తున్నామని గొప్పలు చెప్తున్నారు. కేవలం ప్రకటన వరకే పరిమితం అవుతున్నారు అన్నారు. తక్షణమే అంగన్వాడీ సెంటర్లో అందించాల్సిన వాళ్లు, గుడ్లు పోషకహారం ఇవ్వాలని వాళ్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే నిర్లక్ష్యంగా వివరిస్తున్న కాంట్రాక్టులపై అధికారులపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణతదితరులు పాల్గొన్నారు.



# గుండ్లవాగు తూముల మరమ్మతుకు చర్యలు

## గేట్స్‌ను రీ డిజైన్ చేయాల్సి ఉంది
## లీకేజీలకు వెల్డింగ్‌లు చేయించడం జరిగింది
## 4500 ఎకరాలకు భూమికి సాగునీరందిస్తున్నాం
## నీటిపారుదల శాఖ గోవిందరావుపేట డీఈఈ

**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :**
గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి వద్ద నిర్మించిన గుండ్లవాగు ప్రాజెక్టు రెండు ప్రధాన కాలువల ద్వారా 4500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తున్నామని నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ వార్త జిల్లా ట్యాబ్లాయిడ్‌లో గుండ్ల వాగు తూములను సందర్శించి బిజెపి నాయకులు ఇచ్చిన వార్త కథనంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన సుధీర్ఘ వివరణ విడుదల చేశారు. గత సీజన్‌లో రైతుల పంటలు కాపాడటానికి గేట్స్‌కి అత్యవసరంగా వెల్డింగ్ చేయించామని నీరు లీకేజీ అనేది అవాస్తవం అని ఆయన అన్నారు. గుండ్లవాగు తూములను రిపేర్ చేయించడం కోసం మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారిని సంప్రదించడం జరిగిందని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెకానికల్ డివిజన్ వారు సిబ్బందితో పరిశీలించడం జరిగిందని తెలిపారు. గేట్‌లను పరిశీలించిన వారు గేట్‌లను పూర్తిగా రీ డిజైన్ చేయాల్సి ఉందని, వాటికోసం పాత గేట్ డ్రాయింగ్స్ పరిశీలించాల్సి ఉందని తెలియజేశారని పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ రీ ఆర్గనైజేషన్ తర్వాత డ్రాయింగ్స్ కొన్ని వేరే డివిజన్‌లు చేరడం వల్ల వాటిని పరిశీలిస్తున్నామని వివరించారు. గుండ్ల ప్రాజెక్టుకు ఉన్న రెండు కాలువలల్లో ఎడమ కాలువ 3000 ఎకరాల ఆయకట్టుతో 7 కి.మీ దూరం మరియు కుడి కాలువ ద్వారా 1500 ఎకరాల ఆయకట్టుకు 4 కి.మీ దూరం కలదని, మొత్తం రెండు కాలువల ద్వారా 4 వేల 500 ఎకరాల కు సాగునీరు అందిస్తున్నామని డీఈఈ వివరించారు.

# రైల్వేలో ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు

## రైల్వేస్టేషన్ పరిశీలించిన డిఎం భరతేష్‌కుమార్‌జైన్



**జనగామ, జూలై 22 ప్రభాతవార్త :**
రైల్వేలో ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని దక్షిణ మధ్యరైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ భరతేష్‌కుమార్ జైన్ తెలిపారు. శనివారం జనగామ రైల్వేస్టేషన్ పరిశీలనకు వచినచన ఆయన స్టేషన్‌లోనే సిగ్నలింగ్ వ్యవస్థతో పాటు పలు అంశాలపై రైల్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనగామ రైల్వే స్టేషన్ అభివృద్ధికి అవసరమైన అంశాలపై ప్రత్యేకంగా తెలుసుకుని పలువురు అధికారులకు పలు ఆదేశాలను జారీచేశారు.

అదేవిధంగా జనగామ రైల్వేస్టేషన్ అతిత్వరలోనే అధునాతన రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చెందిన ఉందని స్థానిక ప్రజలకు తెలియచేశారు. ఈ మేరకు జనగామకు చేరుకున్న డివిజనల్ రైల్వే మేనేజర్‌కు స్థానిక ప్రజలకు తెలియచేశారు. ఈమేరకు జనగామకు చేరుకున్న డివిజనల్ రైల్వే మేనేజర్‌కు స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులు జనగామలో శాతవాహన కోణార్క్ వంటి రైలును హాల్టింగ్ ఇవ్వాలని ప్రత్యేకంగా కోరారు. ఈమేరకు డీఆర్‌ఎం సానుకూలంగా స్పందించి రైళ్ల హాల్టింగ్‌పై పరిశీలన చేపడుతామని తెలిపారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన ఐటిడిఏ పీవో అంకిత్

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**
ములుగులో జరిగే టీయూడబ్ల్యూజే(ఐజేయూ)మహాసభల పోస్టర్‌లను శనివారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ చేతులమీదుగా ఏటూరునాగారం సబ్ డివిజన్ ఇంచార్జ్ చిదురాల వాసుదేవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గంపల శివకుమార్, కుదురుపాక ప్రవీణ్, ముసుకు గోవర్ధన్, శ్రీరాం రాజు, తాళ్లపల్లి గోపి, గణపనేని చంద్రశేఖర్, వావిలాల రవితేజ, కంకనాల రవి, చిటమట గంగాధర్, ముండ్రాతి ప్రతాప్‌లు పాల్గొన్నారు.



# పొగాకు నియంత్రణపై అవగాహన కార్యమాలను నిర్వహించాలి




**ప్రభాతవార్త- హన్మకొండ:**
సిగిరెట్లు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యలపై పాఠశాల స్థాయి నుండి క్రమంగా అవగాహన పరచాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.బి.సాంబశివరావులు సూచించారు. శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రాష్ట్ర పొగాకు నియంత్రణ ప్రోగ్రాం అధికారి, ఎయిమ్స్ బీబీనగర్ సామాజిక ఆరోగ్య విభాగం అధికారి డాక్టర్ శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పొగాకు నియంత్రణ చట్టంలోని వివిధ సెక్షన్లు, వివిధ విభాగాల యొక్క విధులు, పొగాకు రహిత పాఠశాలలు, సంస్థలు, పొగాకు ఇతర ఉత్పత్తులకు ఏవిధంగా అడిక్ట్ అవతారో, వారిని ఏవిధంగా అలవాటు నుండి తప్పించాలని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరిండెంట్ డా.వి.చంద్రశేఖర్, డా.బిక్షపతి, అడీషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో డా.మదన్మోహన్, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డా.సి.ఉమాశ్రీ, జీడబ్ల్యూఎంసీ ముఖ్యఆరోగ్య అధికారి డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమంకు కట్టిబడి ఉంటాను

### వ్యక్తిగత శాఖపరమైన సమస్యలు దృష్టికి తీసుకు రావాలి
### శాఖహాపరమైన సంక్షేమ పథకాలు అందేలా చూస్తాను
### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



**వరంగల్ క్రైం జూలై22 ప్రభాతవార్త:**
పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అన్నివేళలో అందుబాటులో వుంటానని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఆర్మ్మాడ్ రిజర్వ్ హోంగార్డ్స్ సిబ్బంది స్థానిక భీమారంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం సందర్భంగా కమీషనర్ మాట్లాడారు. ఆర్మ్మాడ్ రిజర్వ్ హోంగార్డ్స్ సెబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలు సంబంధిత అధికారులతో పాల్గొని అడిగి తెలుసుకున్నారు. నక్సల్ నియంత్రణలో వరంగల్ పోలీసులకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వుందని. నిబద్ధతతో విధులు నిర్వర్తించే వరంగల్ పోలీస్ సిబ్బంది సంక్షేమం పర్యవేక్షించాల్సిన భాధ్యత తనపై వుందని. ముఖ్యంగా సిబ్బందికి గత కొద్ది రోజులుగా పెండింగులో వున్న సరెండర్, టి.ఎ పెండింగ్ బకాయిలకు త్వరలోనే అందుకుంటారని, అలాగే సిబ్బందిని విధుల్లో ఎలాంటి ఇబ్బందులకు కటిగించకుండా, వారికి అవకాశాన్ని బట్టి విధుల్లో కొనిన వేసులుబాటు కల్పించబడుతుందని. ఇకపై ప్రతినెల సిబ్బంది సంక్షేమ కోసం సంబంధిత అధికారుల సమావేశాన్ని నిర్వహిస్తానని అన్నారు. సిబ్బంది సమస్యలు తన దృష్టికి వచ్చే విధంగా విభాగాల వారిగా వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి వాటి ద్వారా సిబ్బంది తమ సమస్యలను తెలపవచ్చుని, సిబ్బందికోసం సంక్షేమాన్ని దృష్ట్యా డాక్టర్లు ప్రవైయిట్ పాఠశాల యాజమన్యంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సిబ్బందికి రాయితీలు కట్పించేదుకుగా కృషి చేస్తానని తెలిపారు. 40 సంవత్సరాలు పైబడిర సిబ్బంది మాస్టర్ హెల్త్ చెకప్, అకస్మికంగా మరణించే హోంగర్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం క్రింద అందజేసే ఒకరోజు వేతనం పథకాన్ని పునరుద్ధంరించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. హోంగార్డ్ సిబ్బందికోసం గ్రూప్ ఇష్యూరెన్సు పథకం ఏర్పాటుకు సంబంధిత ఇష్యురెన్సు వున్న తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ సమావేశంలో పరిపాలన విభాగం డిసిపి పుష్పా రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు నాగయ్య, అనంతయ్య, సురేంద్ర, ఏ.ఓ ఆర్.కె స్వామి, ఆర్.ఐలు చంద్రశేఖర్, నగేష్, భాస్కర్, సతీష్, కేయూ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# శిథిల భవనాల తొలగింపులో వేగం పెంచండి

### అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన బల్దియా కమీషనర్
### టౌన్‌ప్లానింగ్, డీఆర్ఎఫ్ అధికారులతో సమావేశం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని శిథిల భవనాల తొలగింపులో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులకు సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో పట్టణ ప్రణాళిక విభాగం, డిఆర్‌డిఎఫ్ అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో శిథిల నిర్మాణాల సమాచారం సేకరించడానికి ఆర్‌పిలు, బిల్‌కలెక్టర్లు జవాన్‌లతో టీమ్‌లను ఏర్పాటు చేసి తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రమాదకర భవనాలకు అంటించే స్టిక్కర్‌ల మీద డిఆర్‌ఎస్ టీమ్ నంబర్ టోల్ ఫ్రీ నెంబర్ ఉండేలా చూడాలని, భారీ వర్షాల నేపథ్యంలో శిథిల భవనాల్లో నివసించడం ప్రమాదకరమని అలాంటి వారిని బల్దియా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరళించాలని, ఆయా డివిజన్‌లలో ప్రమాదకర భవనాల సమాచారం స్థానిక కార్పొరేటర్‌కు తెలియజేసి వారి సహకారంతో ఖాళీ చేయించాలని, ఎల్‌ఆర్‌ఎస్ అసిస్టెంట్‌లకు పేమెంట్ చెల్లింపుపై టౌన్ ప్లానింగ్ సిబ్బంది అవగాహన కల్పించాలని కమీషనర్ అన్నారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో బల్దియా కమీషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటువంటి టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగం అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం ఇట్టి కార్యక్రమంలో ఆర్‌ఎఫ్‌వో పాపయ్య, సిటీ ప్లానర్ వెంకన్న, డిఎఫ్‌వో శంకర్‌లింగం, డిసిసిపి ప్రకాష్‌రెడ్డి, ఏసిపిలు శ్రీనివాస్‌రెడ్డి, ఖలీల్‌లతో పాటు టిపివోలు, టిపిబి,వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎర్గీకరణ సాధించేవరకు పోరాటం

### మాదిగ విశ్వరూపం మహాసభ విజయవంతం చేయాలి
### వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ

**వరంగల్ జూలై22 ప్రభాతవార్త:**
ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు మాదిగ ఉద్యోగులు అండగా నిలువాలని వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ఇంచార్జ్ పల్లె ఉదయ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకోసం హైదరాబాద్ లో ఆగస్టు రెండవ వారంలో మాదిగల విశ్వరూప



మహాసహాబను విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో ప్రతిపక్షమైన కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణపై తమ వైఖరిని స్పష్టంగా తెలుపాలని సీఎం కేసీఆర్ తక్షణమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ పై మౌనం వీడాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తుది దశకు చేరుకుందని, ప్రతి ఒక్క ఉద్యోగి అండగా ఉండాలని తెలిపారు.

# సాపిగా సాగిన సర్వ సభ్యసమావేశం

### హాజరైన జెడ్‌పి చైర్మేన్ మారెపల్లి సుధీర్ కుమార్



**ఎల్కతుర్తి జూలై22 ప్రభాతవార్త:**
మండల కేంద్రం ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎంపీపీ మేకల స్వప్న అధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఏర్పటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ హాజరై మాట్లాడుతూ మండలంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మండలానికి అత్యధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసి సాధించుకుందామని వచ్చే ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారని ఎంపీటీసీలు సర్పంచులు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైసిపి తంగడ నగేష్, సింగిల్ విండో అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఎంపీడీవో తూర్పాటి సునీత, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ కనక దుర్గమ్మ వద్ద ప్రత్యేక పూజలు



**కమలాపూర్ జూలై22 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కమార్ పుట్టినరోజు సందర్భంగా శనివారం హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, పింగిలి ప్రదీప్ రెడ్డి విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కలపల్లి సత్యనారాయణ రావు, పింగిలి ప్రదీప్ రెడ్డి లు మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ మరేంతో ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా వినోద్ కుమార్ ఉండాతలని ప్రర్థించామన్నారు.

# ఘనంగా బోయినపల్లి జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి జూలై22 ప్రభాతవార్త:**
ముల్కనూర్ లో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా టిఆర్ఎస్ కార్యకర్తలు నిర్వహించారు. శనివారం మాజీ ఎంపీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి హాజరై కేక్ కట్ చేసి అనంతరం అయన మాట్లాడుతూ బలహీన బడుగు వర్గాల పెన్నిధి అన్ని వర్గాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో నిస్వార్థంగా పాటుపడే గోప్ప మనసున్న తెలంగాణ నాయకుడని కొనియాడారు. జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీపుద్ధీన్ జిల్లా ఎంపీటీల సంఘం అధ్యక్షులు మండల సురేందర్ ము ల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఎంపీటీసీలు అప్పని పద్మ బిక్షపతి బోల్లంపల్లి రమేష్ కొత్తకోండ లలిత నాగరాజ్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ దార్న శ్రీనివాస్ ముల్కనూర్ యూత్ అధ్యక్షులు గుడి కందుల పూర్ణచందర్ జక్కుల రాజు సోషల్ మీడియా అధ్యక్షులు గుర్రపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎసిపిని కలిసిన బిఅర్ఎస్ నాయకులు

**మమునూర్ జూలై22 ప్రభాతవార్త:**
కాజిపేట ఎసిపిగా బాధ్యతలు చేపట్టిన డేవిడ్ రాజ్ ను కాజిపేట దర్గా సొసైటి చైర్మన్ ఊకంటి వనంరెడ్డి అద్వర్యంలో మాదాసి బాబు దర్గా సొసైటి వైస్ చైర్మన్, కట్కూరి రాజు ఆత్మ కమిటీ డైరెక్టర్, బర్ల శ్రావణ్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, గద్దల ప్రభాకర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి, బోక్కల సారయ్య, వెలగందుల రవీందర్ గుప్తా వాణిజ్య తదితరులు మద్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



జనగామ వార్త



# మోకాళ్లపై కూర్చొని జీపీ కార్మికుల నిరసన

## -రూ.20వేలు ఆర్థికసాయం అందించిన వైస్ ఎంపీపీ

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 22 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికసంఘాల జేఏసీ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ మండల జేఏసీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జీపీ కార్మికులు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సమ్మెకు భవన నిర్మాణ కార్మికసంఘం తరుపున సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా బీఎన్‌ఆర్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి తాటికొండ మధు మాట్లాడుతూ జీపీ కార్మికులు కోరుకునేది చిన్న కోరిక మాత్రమేనని అన్నారు. వారు మూడురోజులు పారిశుధ్య పనులు చేయకపోతే గ్రామంలో మొత్తం దుర్వాసన లేస్తుందన్నారు. వారికి ఏమిచ్చినా రుణం తీరలేనిదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. కనీస వేతనం 19వేలు అమలు చేయాలని, మల్టిపర్పస్ విధానం రద్దుచేసి పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా 10లక్షలు ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.



**- వైస్ ఎంపీపీ రూ.20వేల ఆర్థికసాయం..:**
జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపాలని కోరుతూ అలాగే వంటావార్పు కార్యక్రమానికి సహకారం అందించాలని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డిని జీపీ కార్మికులు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన వైస్ ఎంపీపీ రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌ఆర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు వాతాల యాదగిరి, ఉపాధ్యక్షుడు గోనెల అనిల్, కార్యదర్శి కొమ్మగళ్ల కృష్ణ, జీపీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షులు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాధం, కొడెపాక శ్రీనివాస్, బోసు రాజేంద్రప్రసాద్, చంద్రమౌళి, కుంభం రాజు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాఅమ్మవారి తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా సహస్రకమలార్చన

*జనగామ కల్చరల్, జూలై 22 ప్రభాతవార్త :*



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామివారి మంగళశాసనములతో శ్రీమదుభయ వేదాంతాచార్య పీఠం ఆధ్వర్యంలో జనగామలోని బాణాపురంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఉ.వే.సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి పర్యవేక్షణలో గోదా అమ్మవారి తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా ఉదయం వేదవిన్నపములు అభిషేకమహోత్సవం అనంతరం అమ్మవారికి విశేషించి సహస్ర కమలములతో అత్యంత వైభవంగా సహస్రకమలార్చన(వేయి తామరపువ్వులతో అర్చన) జరిగింది. అనంతరం భక్తులందరూ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. ఆ తరువాత నివేదన శాత్మర ఆశీర్వచనం అందించారు. సాయంత్రం వేదవిన్నపములు సేవాకాలము నివేదన శాత్మర తనియన్ విన్నపము ఉంజల్ సేవ భక్తులందరకు ఉదయం సమర్పించిన తామరపువ్వులను ప్రసాదంతోపాటు భక్తులందరకు అమ్మవారి ఆశీర్వాదమును అందించారు.

## బీఎల్‌వోలు మొబైల్ యాప్‌ను ఉపయోగించాలి

### - తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 22 ప్రభాతవార్త :*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఒక మాస్టర్ ట్రైనర్ ద్వారా మండల పరిధిలోని బీఎల్‌వోలకు ఎన్నికల శిక్షణ సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల చేర్పులు, అలాగే మరణించిన గ్రామ నుంచి వెళ్లిపోయిన ఓటర్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఓటర్ల జాబితానందు తప్పు ఒప్పుల సవరణలపై బీఎల్ఓ మొబైల్‌యాప్‌ను ఉపయోగించాలని తెలిపారు. బీఎల్‌వోల రిజిష్టర్ నిర్వహణ, పోలింగ్‌కేంద్రాల నందు సాధారణ సదుపాయాల నిర్వహణ, ఇతర ఎన్నికల ముఖ్యాంశాలు మీద శిక్షణ ఇచ్చారు. ఆర్డీవో సుహాసిని, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ అర్జున్, రవీందర్, శిక్షణ నిపుణుడు రాజేందర్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 22 ప్రభాతవార్త :*
మహాకవి దాశరథి కృష్ణమాచార్య జయంతి పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కాళహస్తి దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దాశరథి అంటే పీడిత ప్రజల గొంతుక అని అన్నారు. నిద్రాణమై ఉన్న తెలంగాణ సమాజాన్ని తన కవితాస్త్రాలతో మేలుకొలిపిన మహాకవి అన్నారు.నిజాం నవాబు నిరంకుశ రాచరిక వ్యవస్థను దోపిడీని ఎదురించిన గొప్ప దాశరథి అని పేర్కొన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణా అని గర్జించిన ధీవాలి అని విద్యార్థులు ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఎ.సమ్మయ్య, అధ్యాపకులు సిలువేరు ఆనందరావు, సారంగపాణి, వేణుమాధవ్, తిరుపతి, ప్రియదర్శిని, పాల్గొన్నారు.

## ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 22 ప్రభాతవార్త :*



మండలంలోని తాటికొండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఆర్ఐ రవీందర్ ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్ఐ మాట్లాడు తూ గతంలో ఈవీఎంల ద్వారా ఏ పార్టీ గుర్తుపైనా బటన్ నొక్కినా ఒకే పార్టీకి ఓటుపడుతుందని ఓటర్లలో అపోహ ఉండేదన్నారు. ఆ ఆపోహను నివృత్తిచేస్తూ ఈసారి ఓటరు బటన్ నొక్కితే ఆ పార్టీ గుర్తు స్క్రీన్‌పై ఏడు సెకండ్లు ఓటరుకు కనిపించి స్లిప్ వీవీప్యాట్‌లో పడుతుందని పేర్కొన్నారు. కావున పై అధికారుల ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు కె.ధనలక్ష్మీ, పద్మ, మహ్మద్ అరఫత్, వీఆర్‌ఏ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు అనూహ్య స్పందన

*కొడకండ్ల, జూలై 22 ప్రభాతవార్త :*
మండలకేంద్రంలోని బారాస మండలపార్టీ కార్యాలయంలో శనివారం మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తప్పకుండా లైసెన్స్‌కలిగి ఉండాలని 18ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. యువకులు, పెద్దలు పెద్దసంఖ్యలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. మండల వ్యాప్తంగా 900దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌మేళాకు అనూహ్య స్పందన వచ్చినట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఈనెల 31 తేదీ వరకు చేసుకోవచ్చని తెలిపారు. మండల యూత్ నాయకులు తాళ్ల శోభన్, బండారి సోమన్న, ఉపసర్పంచ్ ధరావత్ నరేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, అందే యాకన్న, కె.లింగయ్య పాల్గొన్నారు.



## మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దుచేయాలి

*పాలకుర్తి, జూలై 22 ప్రభాతవార్త :*



మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి మారణ హోమానికి కారణమైన మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.శనివారం మండలకేంద్రంలో మణిపూర్ ఘటనలపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా మీదుగా ర్యాలీ ప్రదర్శన నిర్వహించి రాజీవ్ చౌరస్తాలో భారీ రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సీపీఎం జిల్లా నాయకులు మాచర్ల సారయ్య, చిట్యాలసోమన్న హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ రాజకీయంగా లబ్ధిపొందడంకోసం కుల, మత, ప్రాంతీయ వివాదాలను సృష్టిస్తుందని, మానవ హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు టీడీపీ మండల అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, సోమసత్యం, యాదగిరి స్వామి, సోమయ్య, రఘు, శ్రీనివాస్, భార్గవ్, భాస్కర్‌కుమార్, రాపర్తి కొమురయ్య, చంద్రయ్య, గాదెపాక భాస్కర్, పెనుగొండ రమేష్, సోమఅశోక్‌బాబు, తోటరాజు, బండిపెల్లి మణెమ్మ, సాంబయ్య, సాయిలు, యాకయ్య, సమ్మయ్య, అశోక్, సుధాకర్, రమేష్, శ్రీధర్, ఎల్లయ్య, భుజేందర్, రజిత పాల్గొన్నారు.

## ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవంలో అమ్మవారికి అభిషేకాలు

*చిల్పూర్, జూలై 22 ప్రభాతవార్త :*
ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవంలో భాగంగా అమ్మవారికి పంచామృతదాలతో చందనాది హరిద్రా చూర్ణములతో కుంకుమాది లేపనములతో నారికేళ తీర్థములతో అభిషేకములు, నూతన వస్త్రపుష్పాలంకరణములు తులసి వివిధ పుష్పాదులతో అష్టోత్తర అర్చనలు తదనంతరం ప్రాబోధిక సేవ కార్యక్రమాలను అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ బుగులు వేంకటేశ్వర్వామి వారకళ్యాణం వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి కళ్యాణం అనంతరం వరంగల్ వాస్తవ్యులైన అన్నదాతలు పోలు అమర్‌చంద్-దివ్య అన్నదానం నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలి

**-ములుగు ఎమ్మెల్యే సీతక్క**

*గోవిందరావుపేట ప్రభాతవార్త :*

శనివారం గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజుల నుండి జరుగుతున్న అఖిలపక్ష సమ్మెలో భాగంగా గోవిందరావుపేట మండల గ్రామపంచాయతీల సిబ్బంది చేపట్టిన సమ్మెకు ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క విచ్చేసి జీపీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ సిబ్బంది యొక్క వేతనాలు పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా ప్రకటించాలని, వారి ఉద్యోగానికి శాశ్వత పరిష్కారం చూపి వారిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అలాగే గౌరవం లేని పని చేస్తున్న గౌరవ వేతనం కల్పించాలని, ప్రతి నెల జీతాలు సమయానికి అందించాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన స్వజన, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, మండల ఇంచార్జ్ కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, ఏటూరునాగారం మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రేగా కళ్యాణి, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, నరేందర్‌రెడ్డి, గోపిదాసు ఏడుకొండలు, ఉపసర్పంచ్ తేళ్ళ హరిప్రసాద్, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు చింత క్రాంతి, పడిదల సాంబయ్య, భూక్యా సూక్యా, జంపాల చంద్రశేఖర్, దేపాక కృష్ణ, యణమద్దిని శ్రీనివాస్, సూదిరెడ్డి జయమ్మ, గుండె శరత్, సంగి ప్రశాంత్, నద్దునూరి రతన్, చింతపండు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే సీతక్క**

*కన్నాయిగూడెం, ప్రభాతవార్త :*

మండలంలోని ఏటూర్, బుట్టాయిగూడెం, ముప్పనపల్లి, గుర్రెవూల, కన్నాయిగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క పర్యటించారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులు తమ మద్దతు తెలిపారు. అనంతరం రాజన్నపేట గ్రామంలోని వివిధ పార్టీల నుండి సుమారు 50 మంది యువకులు, ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ .. ప్రజా సమస్యలపై పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్‌ప ఆర్టీ అని ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీని ఒక్కసారి గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని అన్నారు. మండలం పక్కనే ఉన్న గోదావరి నీరు కన్నాయిగూడెం మండలానికి ఇవ్వకుండా దేవాదుల ఇంటెక్‌వెల్ ద్వారా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేఅన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ ఏటూరునాగారం అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌న లైల భరత్, మండల యూత్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు ఎం.డి.అఫ్సర్‌పాషా, మండల ఎంపీపీ జనగం సమ్మయ్య, మండల జడ్పీటీసీ నామకరం చందుగాంధీ, మండల ఇంచార్జ్ జాడి రాంబాబు, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, ఏటూరు ఎంపీటీసీ చిట్యాల శైలజ, అరుణ్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్, ఏటూరునాగారం మండల అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్, కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, కన్నాయిగూడెం ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు కటకం మల్లయ్య, ముప్పనపల్లి సర్పంచ్ చౌదరి, మౌనిక, సుమన్, పాల్గొన్నారు.

## ములుగు సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయం ప్రారంభం

**-ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన జిల్లా ఎస్పీగౌష్ ఆలం**

*ములుగు క్రైం, ప్రభాతవార్త :*

ములుగు సబ్ డివిజన్ పోలీసు ఆఫీసర్ కార్యాలయాన్ని (పునఃరుద్దరించబడిన) నూతన హంగులతో నిర్మించగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ ప్రారంభించారు. ఫిర్యాదుదారుల సౌకర్యార్థం కనీస వసతులతో కార్యాలయాన్ని నిర్మించడం జరిగిందని కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులను క్రమబద్ధంగా భద్రపరుచుటకు సరిపడ కప్బోర్డు, కంప్యూటర్ రూం, వెయిటింగ్ హాల్‌ను నిర్మించడం జరిగిందని ములుగు సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్ రవీందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం సబ్ డివిజనల్ పోలీసు అధికారి రవీందర్‌ను మర్యాదపూర్వకంగా తన కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ, డీఎస్పీ, సీఐ ములుగు, పసరా కార్యాలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, సీఐ ములుగు రంజిత్‌కుమార్, సీఐ పసరా శంకర్, ఎస్సై ములుగు వెంకటేశ్వర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వసతి గృహంలో మోటర్‌కి మరమత్తు

*వెంకటాపురం(నూగూరు),జూలై22,ప్రభాతవార్త:*

మండల కేంద్రంని బీసి బాలుర వసతి గృహంలో నీటి కోసం ఎదుర్కోంటున్న ఇబ్బందులు పట్ల 'వసతి గృహాల్లో వసతులు కరువు' అనే శీర్షికతో శనివారం నాడు వార్త కథనం అందించింది.దీనిపై స్పందించిన అధికారులు.వసతి గృహంలో నీరు లేకపోవడం పట్ల గల కారణాలపై ఆరాతీసి వసతి గృహంలోని మోటర్‌ని మరమత్తు చేసి వినియోగంలోకి తెచ్చారు దీందో విద్యార్థులకు నీటి కష్టాలు తీరడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.స్థానికంగా పని చేస్తున్న సిబ్బంది సైతం త్వరితగతిన మరమత్తులకు సహకారం అందించడంతో వసతిగృహంలో సమస్యకు పరిష్కారం దొరికింది విద్యార్థులకు సమస్య తలెత్తకుండా అందుబాటులో ఉండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ కొనసాగిస్తాం అని వారు తెలిపారు.

## ఆయుర్వేదంతో రోగాలు దూరం

**- ఆయుర్వేద వైద్యనిపుణులు విశ్వనాథమహర్షి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై22:*

ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని ఆయుర్వేద వైద్యనిపుణులు విశ్వనాథమహర్షి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్ క్లబ్ నందు సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళ్ళు, కీళ్ళు, మోకాళ్ల నొప్పులు, బీపీ, షుగరు, మలబద్ధకం, పక్షవాతం, ఆస్తమా, స్త్రీల వ్యాధులు ఆయుర్వేదంతో నయమవుతాయన్నారు. సింగరేణీయులు, వారి కుటుంబాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పాలకుర్తి వార్త

## మణిపూర్ ఘటన దోషులను బహిరంగంగా ఉరితీయాలి

*జఫర్‌గడ్, జూలై 22 ప్రభాతవార్త :*



మణిపూర్‌రాష్ట్రంలో మహిళలపై లైంగిక దాడి చేసి నగ్నంగా ఊరేగించిన దోషులను బహిరంగంగా ఉరితీయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి.షబానా, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలో సీపీఎం పార్టీ, మహిళా సంఘం ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్ర సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. హింస జరుగుతున్నా ప్రధాని పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రధాని పట్టించుకుని మనిపూర్ రాష్ట్ర ప్రజల మాన ప్రాణాలను ఆస్తులను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, నల్లతీగల శ్రీనివాస్, వడ్లకొండ రాజు, తాటికాయల రేనా, కాట భాస్కర్, కాట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఓంకార్‌యాదవ్‌ను సన్మానించిన బీఆర్ఎస్ శ్రేణులు

*తాడ్వాయి, ప్రభాతవార్త :*



తాడ్వాయి మండలంలోని నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి.ఓంకార్ యాదవ్‌ను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, ఆత్మచైర్మన్ దుర్గం రమణయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి గులాబీ మొక్కను బహూకరించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, పూర్వ అధ్యక్షులు బందారు చంద్రయ్య, సర్పంచ్‌లు సమ్మిరెడ్డి, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి పోగు నాగేష్, సీనియర్ నాయకులు పత్తి గోపాల్‌రెడ్డి, కాయితీ లింగాచారి, జైపాల్‌రెడ్డి, ద్యాగల నరేందర్, రఫీ, వసంతరావు, తాటి రామచంద్రు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఠానాలో ఐజీ పర్యటన

*ములుగు క్రైం, ప్రభాతవార్త :*

మంగపేట పోలీసు స్టేషన్‌ను శనివారం ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఐజీకు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగపేట ఎస్సై తాహీర్‌బాబా గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మంగపేట పోలీసు స్టేషన్‌లో గల అన్ని వర్టికల్ పనితీరును ఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సీఐ ఏటూరునాగారం రాజు, ఎస్సై మంగపేట తాహీర్‌బాబా, పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.






## 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**బీఎల్ఓ లకు అవగాహన కల్పించిన ఆర్డీఓ శ్రీనివాస్**

*నడికూడ,ప్రభాతవార్త:*



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పరకాల ఆర్డీవో కె శ్రీనివాస్ అన్నారు.నడికూడ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ఎమ్మార్వో మహేందర్ ఆద్వర్యంలో మండలంలోని బూత్ లెవల్ అధికారులకు(బిఎల్ఓ) శిక్షణ తరగతులు నిర్వహించారు.ఇందులో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయడం,సవరణలు చేసుకునేందుకు ఓటు నమోదు యాప్‌ను ఎలా ఉపయోగించాలో వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫామ్6 లో వివరాలు నింపి బిఎల్ఓ ల వద్ద గాని ఆన్‌లైన్‌లో గాని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని అన్నారు.ఓటు హక్కు కలిగిన వారు ఎవైనా తప్పులు ఉంటే సవరణల కోసం ఫామ్8 లో సరైన వివరాలు నింపి బీఎల్ఓ లకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఆర్ సత్యనారాయణ,మండల ఆర్ఐ లావుడ్య హేమానాయక్,ఏఎస్ఓ నాగేశ్వర్‌రావు,సీనియర్ అసిస్టెంట్ ఎం శ్రీదర్,మరియు బీఎల్ఓలు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం చేయక ఇబ్బందులు

**శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టలేదు.**

**నాయకులు,అధికారుల నిర్లక్ష్యంతోనే**

**జాప్యం జరిగినట్టు ఆరోపణలు**

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలం కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత నాలుగు నెలల క్రితం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపన చేసి ఈ వర్షాకాలం వరకు పనులు పూర్తి చేస్తామని చెప్పడంతో ఆ ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కాని పనులు మొదలు పెట్టకపోయే సరికి పలు విమర్శలు,ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగు పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా బ్రిడ్జి నిర్మాణం పై ఎమ్మెల్యే మాట తప్పారంటూ శిలాఫలకాలకే పరిమితం అయ్యారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఏ కొంచెం వర్షం పడినా రాకపోకలు బందు కావడం జరుగుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు.పరకాల,నడికూడ మండలాల ప్రజలు హన్మకొండ జిల్లాకు వెళ్ళేందుకు ఇది ప్రధానరహదారిగా మారింది.నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారిలో రాకపోకలకు ఆంతరాయాలు ఏర్పడడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.హన్మకొండ నుండి వచ్చిన వారికి ఇక్కడ అంతరాయం కలిగి మళ్ళీ చుట్టు తిరిగి వెళ్ళాల్సిన పరిస్తితి ఏర్పడుతుంది.ప్రతి సంవత్సరం ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదు. నాయకులు,ఆధికారుల నిర్లక్ష్యం మూలానే నిర్మాణ పనులు జాప్యం జరిగినట్టు పలువురి నుండి ఆరోపణలు వినబడుతున్నాయి.శంకుస్థాపన చేసి వదిలేసారని పలువురి నుండి విమర్శలు వినబడుతున్నాయి.ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి బ్రిడ్జి నిర్మాణంపై అధికారులు,నాయకులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## సత్యంను పరామర్శించిన పోపా రాష్ట్ర అధ్యక్షుడు

*వరంగల్ జూలై22 ప్రభాతవార్త:*



వరంగల్ జూలై పోపా సంయుక్త కార్యదర్శి సత్యంను పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్ పరామర్శించారు. ఇటీవల సత్యం తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో చికిత్స పొంది వచ్చిన నేపథ్యంలో శనివారం ఆయన స్వగృహానికి రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వరరావు విచ్చేసి వరమార్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకొని సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ కు ముస్లిం సోదరుల హర్షం



*భీమదేవరపల్లి జూలై22 ప్రభాతవార్త:*

కెసిఆర్ ప్రకటించిన ముస్లిం బందుకు ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ముస్లిం సోదరుల సమావేశంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వాల కంటే కెసిఆర్ పాలనలో ముస్లిం మైనార్టీలకు పూర్తి భద్రత మైనారిటీ విద్య అభివృద్ధికి రెసిడెన్షియల్ ప్రత్యేక పాఠశాలలు షాదీ ముబారక్ రంజాన్ కానుకలు ఆర్థికంగా కెనుకబడిన ముస్లిం సోదరులకు లక్ష రూపాయల యుస్లిం బందు ప్రకటించడంతో సంతోషం వ్యక్తం చేశారు. మండల ముస్లిం సోదరులు బి ఆర్ఎస్ పార్లీని స్థానిక ఎమ్మెల్యే సతీష్ బాబును మూడోసారి ముచ్చటగా అలీ, నర్సింగాపూర్ ఉపసర్పంచ్ బిగ్ బాషా, సాదిక్ పాషా, ఇమామ్ సాబ్, సమీర్, అఫ్రోజ్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన మండల టిఆర్ఎస్ నాయకులు

*ఎల్కతుర్తి జూలై22 ప్రభాతవార్త:*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో కొత్తగా వచ్చిన ఎస్ఐ రాజ్ కుమార్ ని టిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చం అందజేసి షాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకు ముందున్న ఎస్సై జే పరమేష్ నిజాయితీకి మారుపేరని ప్రస్తుతం కొత్తగా వచ్చిన ఎస్ఐ రాజ్ కుమార్ మండలంలో జరుగుతున్న అక్రమాలపై కొరడాలు జులికించాలని నిజాయితీకి మారు పేరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న వైసిపి తంగడ నగేష్, సింగిల్ విండో అద్యక్షులు రవీందర్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారీ రాజు, మండల పార్టీ అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కడారీ రాజు, మండల పార్టీ అధ్యక్షులు సమ్మ య్యా గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా రాష్ట్ర నాయకులు మేకల చేరాలు, ఎంపిటిసి యశోద రాజేశ్వరరావు, సర్పంచ్ కుర్ర సాంజమూర్తి గౌడ్, సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామశాక అద్యక్షులు నాయకులు తదితరులు పాల్గన్నారు.

## ఘనంగా బోయినపల్లి వినోద్ జయంతి వేడుకలు

*ఎల్కతుర్తి జూలై22 ప్రభాతవార్త:*



ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు బి.అర్.ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. మండల పార్లీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేపి ఎంపీపీ మేకల స్వప్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వేన్నంటి ఉండి రాష్ట్ర సాధన కోసం వినోద్ తన వంతు పాత్ర పోషించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గైడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్. రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధనయక్షులు గోడిశాల వినయ్ గౌడ్, సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, రాజేశ్వర్ రావు, దేవేందర్ రావు, అంబేడ్కర్ నాయకులు మేకల చేరాలు, ఉప సర్పంచ్ సంకీర్తన, ప్రహల్లాధ రావు, మహిళలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## 27న పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :*

పింగిళి ప్రభుత్వ మహిళ డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్) వడేనడపల్లి నందు అతిథి అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్ట్‌నెంట్ ప్రొ.బత్తిని చంద్రమౌళి ఒకప్రకటనలో తెలియచేశారు. పింగళి ప్రభుత్వ మహిళ కళాశాలలో కామర్స్-2, బయెటెక్నాలజీ-1, అప్లయడ్‌న్యూట్రిషన్-1, స్టాటిస్టిక్స్-1, కంప్యూటర్‌సైన్స్/ అప్లికేషన్స్-1 సబ్జెక్టులలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల సెలక్షన్ ఈనెల 27న గురువారం 11గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని తెలిపారు. నియామకం కొరకు అర్హతలు సంబంధిత పోస్ట్‌గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులలో 55శాతం మార్కులు,ఎస్సీ ఎస్టీలకు 50శాతం మార్కులతో నెట్/స్టేట్/పీహెచ్‌డి అర్హత కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలిపారు. వీరు లభించనప్పుడు మాత్రమే పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ ఐ మార్కుల శాతం పరిగణలోనికి తీసుకొనబడునని, అనుభవం, అర్హతలను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు బయోడెటాతోపాటు, అర్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఈనెల 26న సాయంత్రం 5గంటల లోపు కళాశాల ఆఫీస్‌లో అందచేయాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన దోసపాటి

*అశ్వాపురం,జులై22,ప్రభాతవార్త.*

ఇటీవల భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రియాంక అలాను శనివారం పాల వ్యంచలోని ఆమె కార్యాలయంలో మండలానికిచెందిన శ్రీ శివ కామేశ్వరి గ్రూప స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేశారు.

## ఏడూళ్ళబయ్యారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజిపి

*పినపాక,జులై22,ప్రభాతవార్త.*

మల్టీజోన్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం మండల పరిధిలోని ఏడూళ్ళబయ్యారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా స్టేషన్‌లో పోలీసుల గౌరవవందనం స్వీకరించారు.అనంతరం స్టేషన్ పరిధిలోని గ్రామాలను మ్యాప్‌లో పరిశీలించారు.గోదావరి వరదలు పెరుగుతన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆస్తినష్టం,ప్రాణ నష్టం వాటిల్లకుండా పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో వుండాలని సూచించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# మత్తడి పోస్తున్న వేళ...ఆనంద హేల



గూడూరు, జూలై 22, ప్రభాతవార్త

చెరువులు, కుంటలతో పాటు ఇతర నీటి వనరులు జల కళ సంతరించుకున్న వేళ రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో రుతుపవనాలు ఆలస య్యమై వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ సంవత్సరం కాలం అవుతుందో లేదోనన్న వేదనను కూడా వెలిబుచ్చారు. వర్షాల కోసం పలు గ్రామాల్లో కప్పతల్లి ఆటలు, గ్రామ దేవతలకు జలాభిషేకాలు, భజన కోలాటాలు, ఉయ్యాల పాటలతో వరుణ దేవుడిని వేడుకున్నారు. బావులు, బోర్ల కింద సాగు చేసే రైతులు కొంతమేర పంటల సాగుకు శ్రీకారం చుట్టినప్పటికీ ఎక్కువ శాతం రైతులు వర్షాల కొరకు ఎదురు చూపులు చూసారు. దుక్కులు దున్నుకొని సిద్దంగా ఉంచుకొని నారు మడులు వేసుకోవడానికి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి తరుణంలో వరుణుడు కరుణించి వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని పెద్ద చెరువులు మినహా మిగతా చెరువులు, కుంటలు అలుగులు పోసాయి. మండలంలో మూడు రోజుల క్రితం అత్యధికంగా 13 సెం.మీ. వర్షపాతం నమోదు కావడం గమనార్హం. కొంత ఆలస్యంగానైనా వర్షాలు కురిసి చెరువులు అలుగులు పోస్తుండడంతో రైతులు ఉత్సాహంగా తమ వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. వరినాట్లకు శ్రీకారం చుట్టారు. మండలంలోని భూపతిపేట రాళ్ల చెరువు శుక్రవారం రాత్రి నుండి మత్తడి పోస్తుండగా శనివారం ఉదయం నాట్లు వేసేందుకు వెళుతున్న కూలీలు ఆనందంగా చెరువు మత్తడిని దాటుతున్న దృశ్యం ఆకట్టుకుంది.

## ఇండ్ల స్థలాల లబ్దిదారుల ఎంపిక



గార్ల, జులై22 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయితీ పరిధి పూమ్యతండా గ్రామంలో ఇండ్ల స్థలాల పంపిణికి 40మంది లబ్దిదారులను గుర్తించినట్లు ఇన్‌చార్జ్ తహశీల్దార్ జె.వీరన్న తెలిపారు. శనివారం పూమ్యతండా గ్రామంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అద్యక్షతన నిర్వహించిన రెవిన్యూ గ్రామసభలో ఆయన మాట్లాడుతు ఇండ్లు లేని నిరుపేదలకు రాష్ట్రప్రభుత్వం ఇటివల ఇండ్ల స్థలాల పంపిణి చేస్తున్న తరుణంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశాల మేరకు గ్రామంలో గ్రామసభ నిర్వహించి 40మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని 75గజాల చొప్పున పంపిణి చేయుటకు నిర్ణయించగా కొంత గందరగోళం ఏర్పడటంతో ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామసభ ఆమోదంతో లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, వార్డుసభ్యులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

## గురుకులంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్, జూలై22, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని ధర్మన్న కాలనీలో ఉన్న కస్తూర్భాగాంధీ గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థినులతో ఎమైనా సమస్యలు ఉన్నాయా ,,. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, భోజనాలు ఎలా ఉన్నాయి, సిబ్బంది సరిగా పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నీటి సౌకర్యం ఎలా ఉందని, ఉపాద్యాయులు సరిగా బోధిస్తున్నారా అని తెలుసుకున్నారు. మౌళిక సదుపాయాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పాఠ్యపుస్తకాలు అందాయా లేదా అని అడిగారు. ఇంకా ఏమైనా వసతులు కావాలా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత కొన్నిరోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున సీజ నల్ వ్యాదుల బారిన పడకుండా శుద్ధిచేసిన నీటిని మాత్రమే త్రాగా లన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచిం చారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యును సంప్రదించాల న్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, ఉన్నారు.

## న్యాయం కోసం మహిళ బిక్షాటన

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై22, ప్రభాతవార్త



తనకు న్యాయం చేయాలంటూ ఒ మహిళ జిల్లాకేంద్రంలో బిక్షాటన చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితురాలు బాడిష లక్ష్మి అంబెద్కర్ సెంటర్‌లో విలేఖరులతో మాట్లాడు తూ.. గార్లమండల కేంద్రంలో తన కున్న ఇంటి స్థలాన్ని ప్రభుత్వ ఉపాద్యాయుడైన మంగిలాల్ కొందరు వ్యక్తులతో కలసి ఆక్రమించా డన్నారు. ఎదురు తిరిగినందుకు తనపై దాడి చేశారని ఆరోపించింది. 2004లో కురేవెళ్ల రాజగోపాల్‌కు చెందిన 5-34 నెంబరు గల ఇంటితోపాటు 474గజాల ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేసి తన భర్తతో కలసి కుల వృత్తి అయిన కుండలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం మే నెలలో అజ్మీర మంగిలాల్ తన అనుచ రులతో కలసి తప్పుడు పత్రాలు సృష్టించి తన పేరు మీద ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని నూతన గృహాన్ని నిర్మించుకున్నాడన్నారు. ఆ సమయంలో ఆపడానికి వెళ్లిన తనను తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. సదరు వ్యక్తులపై డిజిపి, జిల్లా ఎస్పికి పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు గాని తనకు ఇంత వరకు న్యాయం జరుగలేదన్నారు. అనేకసార్లు గార్ల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారనని అయినా న్యాయం జరుగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్మికుల సమ్మెకు బలరామ్‌నాయక్ సంఘీభావం



మహబూబాబాద్ రూరల్, జూలై22, ప్రభాతవార్త

గత కొద్దిరోజుల నుండి తమ సమస్యల పరిష్కారానికై చేపట్టిన సమ్మెకు శనివారం కాంగ్రెస్‌పార్టీ మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. కరోనా లాంటి మహమ్మారి వచ్చిన సమయంలో కూడా వారి కుటుంబాలను వదిలేసి ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. వెంటనే వారిని చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, ఎదళ్ల యాదవ్‌రెడ్డి, దస్రునాయక్, తోట వెంకన్న, ప్రసాద్‌నాయక్, హెచ్.వెంకటేశ్వర్లు, అశోక్‌గౌడ్, గొల్లపల్లి ప్రభాకర్, కురెల్లి సతీష్, పూర్ణచందర్, మౌనేందర్, స్వర్ణలత, విజయలక్ష్మి, విజయ పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళలపై దాడులను అరికట్టాలి




మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై22, ప్రభాతవార్త

మణిపుర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై జరిగిన దాడి సిగ్గుమాలిన చర్య అని దేశంలో జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్‌పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత మూడునెలలుగా మణిపుర్‌లో మారణహోమం జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇండ్లపై దాడులు, హత్యలు, హత్యాచారాలు, ప్రార్ధనాలయాల కూల్చివేత ఇంతా జరుగుతుంటే కేంద్రప్రభుత్వం చోద్యం చూస్తుందని ధ్వజమెత్తారు. వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కవిత, సామ రజిత, సునిత, కళ్యాణి, ఉమ, అనిత, రమ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహకవి దాశరథి జయంతి వేడుకలు



గార్ల, జులై22 ప్రభాతవార్త:

మండల కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో మహనీయుడు మహకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రేస్‌పార్టి మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో శనివారం స్థానిక అమరవీరుల స్థూపంవద్ద దాశరథి చిత్రపటానికి కాంగ్రేస్ నాయకులు గుండా వెంకటరెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు గూడూరు జన్మించి గార్లలో విద్యాభ్యాసించారని, దోపిడిదారులు రజాకార్లకు వ్యతిరేకంగా తనకవితలతో తెలంగాణ ప్రజలను ఉత్తేజపరిచినారన్నారు. అగ్నిధార, నాతెలంగాణ కోటిరతనాల వీణ అని చెప్పిన మహనీయుడు దాశరథిని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు మెరుగు వినోద, వీరస్వామి, బొడ్డు నరసింహరావు, పాలేరు వెంకటేశ్వర్లు, సాయికుమార్, తదితరులున్నారు.

## మాజీ కేంద్రంమంత్రికి జిల్లా కాంగ్రెస్‌నేతల పరామర్శ

మహబూబాబాద్, జూలై22, ప్రభాతవార్త



ఇటీవల సైనస్ ఆపరేషన్ చేయించుకొని విజయవంతంగా మహబూ బాబాద్‌కు వచ్చిన సంద ర్భంగా జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయ కులు ఆయన క్యాంపు కా ర్యాల యానికి వెళ్లి పరామర్శిం చారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి క్షేమంగా పూర్తి ఆరోగ్యంతో మాహబూబాబాద్‌కు రావడం ఆనందంగా ఉందన్నారు. వారు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ రాష్ట్రకార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు ఎండి.ఆరుణ్, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, వెన్నమల్ల వెంకటస్వామి, చెన్న సీతారాములు, తిప్పర్తి శ్రీధర్, బొడ రవి, శంకర్‌నాయక్, గారెపల్లి వెంకన్న, గుగులోతు నరేష్, అశోక్, యాకుబ్‌పాషా పాల్గొన్నారు.

# అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## మహిళలపై దాడులను అరికట్టాలి

తొర్రూరు,జులై 22,ప్రభాతవార్త,

మణిపుర్ రాష్ట్ర ంలో మహిళలపై జరిగిన అత్యాచారానికి పాల్పడిన నిందుతులను కఠినంగా శిక్షించాలని. గిరిజన మహిళలపై దాడులను అరికట్టాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మణిపుర్‌లో జరిగిన అఘాయిత్యాలను ఖండిస్తూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళలను వివస్త్రులను చేసి సాముహిక అత్యాచారం చేయడం దారుణమైన చర్య అని విమర్శించారు. కేంద్రప్రభుత్వం చొరవ తీసుకొని



మణిపుర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పెవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొలుపుల శ్రీనివాస్, ఐలయ్య, హేమాంద్రి, ఉపేందర్ రెడ్డి, సతీష్, బాలాజీ, రాజు, క్రాంతి, రాజసుకన్య, సబిహాభాను, సునిత, కవిత, యాకొబి, రాణి, రాంనర్స య్య, సంపత్, ఉప్పలయ్య, సుధాకర్, వీరన్న, దయాకర్, మధు తదితరులు పాల్గోన్నారు.

# పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీ

నెల్లికుదురు, జూలై22, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదల పక్షాన నిలిచేది ఒక్క కాంగ్రెస్‌పార్టీ అని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ అన్నారు. శనివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పేదోడు ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చి పేదవాడి సొంత ఇల్లు కలను నెరవేరుస్తామన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి అందిస్తామన్నారు. పేదల పక్షాన నిలిచే కాంగ్రెస్‌పార్టీని ప్రజలందరు సమిష్టిగా ఉండి గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, సర్పంచ్ వెలిశాల లక్ష్మిదేవెందర్‌రావు, ఇట్టి దేవెందర్‌రెడ్డి, బాలాజినాయక్, మల్లేశం, శ్రీను, మల్లయ్య, నరేందర్, అశోక్, ఎల్లారెడ్డి, శివ, సుమన్, రాజేష్, శ్రీనివాస్, వెంకటేష్, రాజేందర్, శ్రీనివాస్, వాసు, మోహన్, సుధాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపుర్ దోషులను ఉరితీయాలి

నెల్లికుదురు, జూలై22, ప్రభాతవార్త

మణిపుర్ రాష్ట్రంలో జరిగిన ఘటన దేశానికే సిగ్గుచేటనా వెంటనే బాధ్యులను ఉరితీయాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలిట్‌బ్యూరో చైర్మన్ ఆశోధ భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ సెంటర్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో మహిళలపై అరాచక శక్తులు చేస్తున్న అఘాయిత్యాలకు బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని మండిపడ్డాడు. ఇలాంటి ఘటనలకు దేశంలో మరెక్కడ జరుగకుండా ఉండేందుకు చట్టాలను కఠినతరం చేయాలన్నారు. సాక్షాత్తు భారత అత్యున్నత న్యాయస్థానం స్పందిస్తే తప్పా నరేంద్రమోడీ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళలపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రకాష్, అశోక్, యాకాంతం, వెంకన్న, బిక్షపతి, దర్గయ్య, సంజీవ, రమేష్, ఐలయ్య, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మణిపూర్ అత్యాచార మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు**

**బంక సరళ సంపత్‌యాదవ్**

హన్మకొండ- ప్రభాతవార్త:

మణిపూర్‌లోని మైనార్టీ వర్గమైన కుకీ వర్గానికి చెందిన గిరిజన మహిళ్పై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఏఐసిసి మహిళా అధ్యక్షురాలు నెట్ల డిఔజ, టీపీసీసీ మహిళా అధ్యఓఉరాలు సునీతారావు ఆదేశం మేరకు శనివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని గోకుల్ జంక్షన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దహనం చేశారు. మణిపూర్ ఘటనలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడీ బాధ్యత వహించాలని, ప్రధానమంత్రి పదవికి మోడి వెంటనే రాజీనామా చేయాలని బంక సరళ సంపత్‌యాదవ్ డిమాండ్ చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జె. లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూరి లలిత, హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బొంత సుజాత, జిల్లా మండల మహిళా నేతలు, యామిని మాటే, భోగం, కమల, రజిత, విజయ, పద్మ, కొమురమ్మ, రవళి, ధరణి, సరస్వతి, రజిత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాళ్లు వినరు... వీళ్లు పట్టించుకోరు..!

**- నడిరోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు**

**- ఆ గోవుల మంద!**

**- పట్టింపులేని పురపాలక సంఘం!**

పరకాల- ప్రభాతవార్త

ఆవుల యజమానులు నడిరోడ్డుపై గోవులను సంచరించకుండా చూసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, తగిన చర్యలు లేకపోవడం విడ్డూరం. ఈ విషంపై దృష్టి సారించాల్సి న పురపాలక సంఘం నామ్‌వస్తే అంటూ హెచ్చరికలు జారీ చేసి మిన్నకుంటోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాల్సి న పోలీసులు కూడా మొబైల్ స్పీడ్ బ్రేకర్లుఆ మారిన గోవుల మందను పట్టించుకోకపోవడం కూడా ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ఆయా గోవుల యజమానులను పిలిపించి రోడ్డుపై గోవులను వదలరాదని హెచ్చరించకపోవడం కూడా పోలీసుల పనితీరుకు దర్పణం పడుతోందని వాహనదారులు విమర్శిస్తున్నారు. కాగా పురపాలక సంఘం ప్రధానంగా ఈ విషయమై పారిశుద్ధ్యం నేపథ్యంలో చర్యలు తీసుకోవాల్సి ందని స్థానికులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక దఫా రోడ్లుమీద సంచరించే గోవులను నాగారం శివారు పైడిపల్లి చెరువుదాకా పురపాలక సిబ్బంది తరిమివేశారు. ఆపై మరిచిపోయారు. అవిమాత్రం ప్రధాన రహదారులపై రాజ్యమేలుతున్నా, ర్యాధికారంలో ఉన్న వారు మాత్రం స్పందించకపోవడం గమనార్హం. రాత్రిపూట వాటిని డీకొని వాహనదారులు మృత్యువాత పడితే తప్ప అధికారుల్లో కదలిక రాదా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నడిరోడ్డు మీద సంచరించే గోవులను యజమానులు తమ రక్షణలో ఉంచుకోవాలని, లేదా గోశాలకు తరళించాలని జనం అంటున్నారు. రోడ్డు మీద చిరువ్యాపారం నిర్వహించుకునే వారికి సైతం ఆ గోవుల వల్ల నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు జర సోంచో లేకుంటే జనం మిమ్మల్ని మరిచిపోతారు?

# తొర్రూరు వార్త

## ఆర్మీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,జులై 22,ప్రభాతవార్త,

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొర్రూరులో నిర్వహించే ఉచిత ఆర్మీ శిక్షణ శిబిరాన్ని సదిన్వియోగం చేసుకోవాలని ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2023 ఆర్మీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు 45 రోజుల పాటు ఉచిత భోజన వసతితో కూడిన శిక్షణ అందిస్తామని తెలిపారు. కల్నల్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో విశ్రాంత సైనికులతో శభిరం నిర్వహిస్తామని తెలిపారు. ఆగస్టు 8న శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని ఈ నెల 26న మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేపడుతామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు స్థానిక నితిన్ భవనంలో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9177148158, 8074357700 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు,జులై 22,ప్రభాతవార్త,



ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు కోరారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కర పత్రాలను తపస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు, పిఆర్‌సీ కమిటిని వెంటనే వెయ్యాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. 317 జీవో ద్వార స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ నెల 18 నుంచి ఆగస్టు 19 వరకు ఉద్యమ కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు హరిబాబు, రమేష్, తొర్రూరు, పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శులు అరుణ్‌కుమార్, మధుసూధన్ రెడ్డి ఉపాధ్యాయులు శివకుమార్, కళ్యాణ్ తదితరులు పాల్గోన్నారు.

## మణిపుర్ ఘటన హేయం

తొర్రూరు,జులై 22,ప్రభాతవార్త,

మణిపుర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సీపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి వాటి అనుబంధ సంస్థలే గిరిజన తెగలపై దాడులు చేస్తూ అత్యాచారాలకు పాల్పడడం హత్యలు చేసి మారణహోమం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఘటనకు కారకులను కఠినంగా శిక్షించాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి యండి యాకుబ్, పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, మండల కమిటి సభ్యులు మార్క సాంబయ్య, సోమిరెడ్డి, సాయిమల్లు, స్వామి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# భిక్షాటన చేసి పంచాయతి కార్మికుల నిరసన

### 17వ రోజుకు చేరిన సమ్మె

గూడూరు, జూలై 22, ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కోసం పంచాయతి ఉద్యోగులు, కార్మికులు జెఎసి ఆధ్వర్యంలో గూడూరులో చేపట్టిన సమ్మె శనివారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. తమ సమ్మెలో భాగంగా మండలంలోని 39 గ్రామపంచాయతీలకు చెందిన పంచాయతి కార్మికులు విధులను బహిష్కరించి గూడూరు మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో ప్రతి నిత్యం బైఠాయించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి భిక్షాటన చేసిన పంచాయతి కార్మికులు తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేసారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. రోడ్డుపైన కనిపించిన వారు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు పంచాయతి కార్మికులకు ఆర్థికసాయమందించారు. గ్రామాల్లో పారిశుద్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి పనులతో పాటు పలు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తెల్లారి లేచింది మొదలు రాత్రి వేళ వరకు సేవలందిస్తున్న పంచాయతి కార్మికులకు చెల్లించే వేతనాలు చాలా స్వల్పంగా ఉన్నాయని, పెరుగుతున్న నిత్యావసర సరుకులకు అనుగుణంగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ సమ్మెబాట పట్టిన కార్మికులు గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. వెంటనే జెఎసి నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని పంచాయతి కార్మిక సంఘాల జెఎసి మండల ప్రతినిధులు బత్తుల వెంకటయ్య, ఎండి నయిమొద్దీన్‌లు విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం ఇదే విధంగా తమను పట్టించుకోకుండా వ్యవహరిస్తే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 24న వంటావార్పు ద్వారా నిరసన తెలియజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ భిక్షాటన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పంచాయతి కార్మికులు పాల్గొన్నారు.



### రైతులకు సన్మానం కూలీలకు రెయిన్ కోట్లు

గ్రామానికి చెందిన ఐదుగురు ఉత్తమ రైతులను ఎంపిక చేసి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధికారుల చేతుల మీదుగా వారికి సన్మానం చేసారు. మెమెంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. నూతన వ్యవసాయ విధానంలో అవసరమైన మెళుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించిన రైతులను ఇందుకు ఎంపిక చేసారు. లయన్స్‌క్లబ్ సన్మానించిన వారిలో పింగిలి వెంకట్‌రెడ్డి, ఇస్లావత్ పాండ్యా, చిలుకూరి రాజు, కమరం వెంకన్న, మేకల వెంకన్న అనే రైతులు ఉన్నారు. ఇదిలా ఉండగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 150 మంది వరి నాట్లు వేసే కూలీలకు రెయిన్‌కోట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమాలు చేపట్టిన మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ వారికి జిల్లా వ్యవసాయాధికారి కృతజ్ఞతలు తెలిపారు. అప్పరాజుపల్లి గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ మాధవపెద్ది విజయశ్రీ, ఎడిఎ లక్ష్మినారాయణ, ఎఓ రాకేష్, ఎఇఓ పున్నంచందర్‌లతో పాటు పలువురు

# జోగురామన్నకు సోయి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు

### – బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

జోగురామన్నకు సోయి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడ కాలనీ పూర్తిగా జలమయమైంది. ఈసందర్భంగా కాలనీలో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారులు అందరూ స్పందించి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇండ్లు దెబ్బ తిన్న వారికి ప్రత్యామ్నాయ ఇండ్లు నిర్మించాలి, ముందు ముందు ఇంకా వర్షాలు ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని సేవా సంఘాలు, ప్రజలు ముందుకు వచ్చి ఇలాంటి విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, ముక్కెర శ్రీనివాస్, రత్నాకర్‌రెడ్డి, ముకుందరావు, సచిన్, శివ గోపి రాజు పాల్గొన్నారు.



## పెన్‌గంగానది ఉగ్రరూపం

జైనథ్, ప్రభాతవార్త:

గత మూడు, నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పెన్‌గంగా ప్రవాహం ఉధృతి పెరుగుతుంది. మండలంలోని డోలారా వద్ద ఉధృతంగా పెన్‌గంగా నది ఉగ్రరూపం దాల్చింది. ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులకు సూచిస్తున్నారు.



# ఉట్నూర్ బస్ డిపో పునరుద్ధరించాలి



-బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్

### -ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ బస్ డిపో పునరుద్ధరించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ అన్నారు. శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఉట్నూర్ బస్ డిపోలో బస్‌లను చాలా వరకు తగ్గించారని, గత సంవత్సరంలో 30 నుంచి 40 బస్‌డిపోలో బస్‌లు ఉండేవిఅని తెలిపారు. ఇప్పుడు టీఎస్ ఆర్టీసీ బస్‌లు 17, ప్రయివేట్ బస్సులు 16మాత్రమే ఉన్నాయని, బస్‌లను తగ్గించడం వల్ల ఉట్నూర్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.




## వర్షపు నీరు ఇళ్లల్లోకి రాకుండా తొలగింపు



గూడూరు, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట గ్రామంలో కొత్తపల్లి వద్ద పెద్ద మొత్తంలో నిలిచిన వర్షపు నీరు ఇళ్లల్లోకి రాకుండా మళ్లించేందుకు చర్యలు చేపట్టారు. నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ఈ పరిస్థితి నెలకొనగా వర్షపు నీరు ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం ఉందని సమాచారం అందుకున్న తహసిల్దార్ శనివారం గ్రామాన్ని సందర్శించి అక్కడి సర్పంచ్ సహకారంతో నీటిని ఖాళీ చేయించారు. నివాస గృహాలకు వెనక వైపు చెలకల్లో వర్షపు నీరు నిలిచి చెరువును తలపించేలా తయారవడంతో గుంజేడుకు వెళ్లే రోడ్డును కట్ చేసి ఆ నీటిని ఖాళీ చేయించినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. జెసిబి సాయంతో రోడ్డును కట్ చేసి ఆర్‌సిసి పైపులు వేసి పూడ్చిన అనంతరం కాలువ కొట్టించి నీటిని మళ్లించారు. నీరు ఖాళీ కావడంతో ఆ ప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

## నల్లబెల్లం పట్టుకున్న పోలీసులు

గార్ల, జులై22 ప్రభాతవార్త:

ప్రభుత్వ నిషేదిత నల్లబెల్లం అక్రమంగా సరఫరా చేస్తుండగా పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో శనివారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల మండల పరిధి చిన్నకిష్టాపురం క్రాస్‌రోడ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సమీపంలో అనుమానస్పదంగా ఏపి29 బిక్యూ 5961స్విఫ్ట్ విడిఎల్ కారును ఆపి తనిఖీచేయగా కారులో నల్లబెల్లం, పటిక బాక్సులు బయటపడినవి అని తెలిపారు. సంబందిత వ్యక్తిని విచారించగా హైదరాబాద్‌కు చెందిన సచిన్‌కుమార్ జైన్ అక్రమంగా మండల పరిధి ముల్కనూరు గ్రామం, చిన్నకిష్టాపురం మంగలితండా గ్రామాలలో అధికలాభం కోసం సరఫరా చేస్తున్నట్లు నేరనం ఒప్పుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన 8క్వింటాళ్ళ నల్లబెల్లం, 50కేజీల పటిక విలువ సుమారు 69వేలు ఉంటుందని సీజ్‌చేసి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నల్లబెల్లం పట్టుకున్న పోలీస్‌సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డులు రాము, భద్రు,లను ఎస్సై ఈసందర్భంగా అభినందించారు.



## సిబ్బంది సంక్షేమంకై నిరంతరం అందుబాటులో ఉంటా

### వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి.రంగనాథ్



ప్రభాతవార్త- హన్మకొండ:
పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అన్ని వేళల అందుబాటులో ఉంటానని వరంగల్ పోలీస్ కమీషనర్ సూచించారు. ఆర్మ్డ్ రిజర్వ్, హోంగార్డు సిబ్బంది స్థానిక భీమారంలో శుభం కళ్యాణ వేదికలో వరంగల్ పోలీస్ కమీషనర్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆర్మ్డ్ రిజర్వ్ హోంగార్డు సిబ్బందికి సంబంధించిన శాఖాపరమైన సమస్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశానికి వరంగల్ పోలీస్ కమీషనర్ సంబంధిత అధిఆకరులతో పాల్గొని సిబ్బందికి సంబంధిత శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పోలీస్ కమీషనర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సిబ్బందితో మాట్లాడుతూ నక్సల్ నియంత్రణలో వరంగల్ పోలీసులకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వుందని, నిబద్దతతో విధులు నిర్వర్తించే వరంగల్ పోలీస్ సిబ్బంది సంక్షేమం పర్యవేక్షించాల్సిన బాధ్యత తనపై ఉందని, ముఖ్యంగా సిబ్బందికి గత కొద్ది రోజులు పెండింగ్‌లో వున్న సరేండర్, టిఎ పెండింగ్ బకాయిలకు త్వరలోనే అందుకుంటారని, అలాగే సిబ్బందిని విధుల్లో ఎలాంటి ఇబ్బందులను కలిగించకకుండా, వారికి అవకాశాన్ని బట్టి విధుల్లో కొన్ని వెసులుబాటు కల్పించబడుతుందని ఇకపై ప్రతి నెల సిబ్బంది సంక్షేమం కోసం సంబంధిత అధికారుల సమావేశాన్ని నిర్వహిస్తానని అలాగే సిబ్బంది సమస్యలు తన దృష్టికి వచ్చే విధంగా విభ్యాగాల వారిగా వాట్రప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి వాటి ద్వారా సిబ్బంది తమ సమస్యలను తెలపవచ్చని సిబ్బంది కోసం సంక్షేమాన్ని దృష్ట్యా డాక్టర్, ప్రైవేటు పాఠశాల యాజమాన్యంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో పరిపాలన విభాగం డిసిపి పుష్పా, ట్రైని ఐపిఎస్ అంకిత్, అదనపు డీసీపిలు సంజీవ్, సురేష్‌కుమార్, ఏసిపిలు నాగయ్య, అనంతయ్య, నరేంద్ర, ఏవో ఆర్‌కే.స్వామి, ఆర్‌ఐలు చంద్రశేఖర్, నగేష్, భాస్కర్, సతీష్, కేయూ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్‌తో పాటు పరిపాలన విభాగం సూరిండెంట్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త- హన్మకొండ:
రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి హన్మకొండ బస్టాండు యూత్ హాస్టల్, ఆర్డీవో, ఆఫీస్, ఎంఆర్వో కార్యాలయాలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హన్మకొండ బస్టాండ్‌లో వర్షం నీరు చేరి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు అని సమాచారం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో సమస్యని పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు.

అదేవిధంగా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కూడా చైర్మన్, ఇతర అధికారులతో కలిసి ఆర్డీవో కార్యాలయం, యువత వసతి గృహం, ఎంఆర్వో కార్యాలయాన్ని సందర్శించి వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎంఆర్వో కార్యాలయాన్ని తాత్కలికంగా ఇతర ప్రదేశానికి మార్చడం కొరకు పలు కార్యలయాలను సందర్శించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన వర్షం నీరు నిలవకుండా ఎప్పటికి అప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తపట్నాయక్, మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సంఘానికి సహకరించాలి

### జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్త-హన్మకొండ:
ప్రతి రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల సంఘానికి సహకరించి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఫోటో ఎలక్ట్రోల్ రెండవ స్పెషల్ సమ్మరి రీజన్ 2023 జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్నికల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎంలను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లను మార్చుటకు ఈ నెల 30 లోపు సమయం ఉన్నదని రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచనలు ఇవ్వాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమకు తెలపాలని అన్నారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవోలు రమేష్, శ్రీనివాస్, జీఎం



ఇండస్ట్రీస్ హరిప్రసాద్, కాంగ్రెస్ ఈవీ శ్రీనివాసరావు, బిజెపి నుండి రావు అమరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నుండి రాంప్రసాద్, టిడిపి నుండి శ్యామ్‌సుందర్, ఎంఐఎం నుండి ఫయాజుల్లా, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాగులను సందర్శించిన పరిశీలించిన కలెక్టర్





లింగాలఘణపురం, జూలై 22 ప్రభాతవార్త :
లింగాలఘణపురం మండలంలోని పటేల్‌గూడెం గ్రామ వాగును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జనగామ నుంచి పాలకుర్తి వెళ్లే దారిలోని పటేల్‌గూడెం క్రాసింగ్ దగ్గర, యశ్వంతాపూర్ మీదుగా వెళ్లే వాగు ఎక్కువగా ప్రవహిస్తుండడంతో ఆదారి నుంచి వెళ్లే ప్రజలు నేలపోగుల చిన్నమడూరు మీదుగా వెళ్లాల్సింది సూచించారు. కార్యక్రమంలో లింగాలఘణపురం ఎమ్మార్వో వినయలత, ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన పీవో అంకిత్






ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :
ఏటూరునాగారం మండలం మల్యాల గ్రామంలో ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను ఐటిడిఏ పీవో అంకిత్ సందర్శించారు. భారీ వర్షాల సెలవుల దృష్ట్యా విద్యార్ధులు ఆట స్థలంలో సమావేశమై ఉన్నారు. విద్యార్థులతో మమేకమై సిలబస్ ప్రారంభం, టిఫిన్, మధ్యాహ్న భోజన సమయంలో అందింఏ మెనూ, యూనిఫాం, పాత్రలు, స్కూల్‌బాగ్యులు, షూల సరఫరా తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఉన్న సీఆర్‌టీతో మొత్తం ఉపాధ్యాయులు, పాఠశాలలో పనిచేస్తున్న 4వ తరగతి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలు, కిచెన్, టాయిలెట్ బ్లాక్‌లు ఆహార సదుపాయాల నిల్వ గదిని పరిశీలించారు. అన్ని వస్తువులను జీసీసీ ద్వారా సరఫరా చేశారా, ఎన్ని రోజుల కోసం కూరగాయలు, గుడ్లు, పాలు కొనుగోలు చేశారో అడిగి తెలుసుకున్నారు. డార్మిటరీలు, వంటగది, ఆట మైదానం యొక్కఆవరణను చక్కగా, శుభ్రంగా నిర్వహించాలని సీఆర్టీ, వర్కర్‌ను ఆదేశించారు. చిన్న సమస్య కారణంగా ఉపయోగించని ప్రస్తుత వాటర్ కూలర్‌ను పరిశీలించి, స్వచ్ఛంద సంస్థలు అన్ని విద్యా సంస్థలలో విరాళంగా ఇచ్చిన వస్తువులను గుర్తించి, అన్ని వస్తువులను వినియోగంలో ఉంచి నివేదించాల్సిందిఆ ఏటిడివోను ఫోన్‌లో ఆదేశించారు.

## ఘనంగా దాశరథి జయంతి వేడుకలు



మహబూబాబాద్, జూలై22, ప్రభాతవార్త
దాశరథి కృష్ణమాచార్యుల జయంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ శశాంక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మనప్రాంతానికి చెందిన దాశరథి ఎన్నో సంవత్సరాల నుండి కవిత్వాలు, పాటలతో తెలంగాణకే కాకుండా యావత్ తెలుగుజాతికి గౌరవాన్ని తీసుకొచ్చిన మహనీయుడు దాశరథి అని కొనియాడారు. అణిచివేతకు ఎదురొడ్డి జైలు జీవితాన్ని గడిపుతూ తన కవిత్వాన్ని, గళాన్ని వినిపించిన గొప్పవ్యక్తి దాశరథి అన్నారు.

మన ప్రాంతం అయిన చిన్నగూడూరులో పుట్టిపెరిగాడని ఆయన రచనలకు ఎన్నో అవార్డులు వచ్చాయని అందులో భాగంగా కేంద్రసాహిత్య అకాడమి అవార్డు కూడా వరించిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆస్థాన కవిగా ఉన్నారని వారి చరిత్రను బావితరాల వారికి తెలియజేయాలని అన్నారు. తెలంగాన సాయుధ పోరాటానికి ఎంతో ప్రేరణ ఇచ్చారని, చాలా సందర్భాల్లో వారు సినిమాలకు రాసిన పాటలను కూడా వింటున్నామన్నారు. మన భాషాభిమానానికి కృషిచేసిన వ్యక్తిని గుర్తించాలని, భాషాబిమానం అలవర్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో రమాదేవి, సిపివో సుబ్బారావు, ఎన్‌పిడిసిఎల్ ఎస్.ఈ నరేష్, డిసిఒ ఖుర్షిద్, ఏ.ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.